


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 30 ఆగస్టు 2025 17 పేజీలు




# యూరియా కోసం అన్నదాతకు తప్పని అరిగోస



- కేంద్రాల వద్ద యూరియా కోసం బారులు తీరిన అన్నదాతలు
- క్యూ లైన్‌లో చెప్పులు పెట్టి మరి గంటల తరబడి నిరీక్షణ
- కొరత లేదంటూనే ఎరువులు ఎందుకు అందుబాటులో ఉంచుతలేరని రైతుల ఆగ్రహం



**సూర్య రాయికల్**

ఆరుగాలం కష్టించి పండించే అన్నదాతకు ఆదిలోనే హంసపాదు అన్న చందంగా పంటలు వేసి ఎదుగుతున్న సమయంలో, పంటలకు సరిపడా యూరియా రైతులకు అందుబాటులో ఉంచక పోవడంతో అన్నదాతలకు అరిగోస తప్పడం లేదు. రాయికల్ మండలంకు గత 15 రోజుల నుండి యూరియా సరఫరా లేక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు వ్యవసాయ పనులు మొదలెట్టి నెల రోజులు గడుస్తున్న తరుణంలో ఓ పక్క వరి ఎదుగుతున్న సమయంలో, (మిగతా 2లో)

## సీజనల్ వ్యాధుల పట్ల

# అప్రమత్తంగా ఉండాలి



- మందులు అందుబాటులో ఉండేలా చూడాలి
- వైద్యుల సమయపాలన పాటించాలి
- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య ధర్మపురి:**

వైద్యులు సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం (మిగతా 2లో)

# శుక్రవారం సభలతో మహిళల్లో చైతన్యం

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి** 2లో





## ఏసిబి అధికారులకు పట్టుబడ్డ

# పంచాయితీ కార్యదర్శి



**సూర్య, వీణవంక**

వీణవంక మండలం చల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి కుంభం నాగరాజు అదే పంచాయితీ కార్యాలయం 20 వేలు లంచం తీసుకుంటుండగా శుక్రవారం ఏసిబి డీఎస్పీ విజయ్ కుమార్ బృందం రెడ్ హ్యాండెడ్‌గా పట్టు కొన్నారు. వివరాల్లోకి వెళితే.... వీణవంక మండ లం చల్లూరు పంచాయితీ పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బండి లక్ష్మీ తన నూతన ఇంటి నిర్మాణం కోసం ఇంటి నంబరు ఇవ్వాలని అనేక సార్లు కలిసినప్పుడు ఇవ్వకుండా లంచం 20 వేలు డబ్బులు ఇస్తేనే నంబరు కేటాయిస్తామని కార్యదర్శి డిమాండ్ చేయగా ఒప్పుకున్న బాధితురాలు.... చేసేది లేక ఓ వ్యక్తి సహాయం తో కరీంనగర్‌లో ఏసిబి అధికారులను ఆశ్రయిం చింది. బాధితురాలి సమాచారం మేరకు గ్రామ పంచాయతీ కార్యాలయ చుట్టూ ప్రక్కల వేచివున్న ఏసిబి బృందం ఆమె డబ్బులు ఇస్తుండగా పట్టు కొన్నారు. కాగా ఏసిబి డీఎస్పీ బాధితుల వాంగ్మూలాలు సేకరించి కేసు నమోదు చేసి కరీంనగర్ ఏసిబి కోర్టులో హాజరు (మిగతా 2లో)



# యూరియా కోసం అన్నదాతకు తప్పని అరిగోశ

(మొదటి పేజీ తరువాయి)

మరో పక్క మొక్క జొన్న కంకులు వేస్తున్న తరుణంలో పంటలకు సరిపడా యూరియా అందకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.ఓ పక్క రాష్ట్రంలో,జిల్లాలో యూరియా కొరత లేదంటూనే రైతులకు యూరియా ఎరువులు ఎందుకు అందుబాటులో ఉంచడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాయికల్ పట్టణం తోపాటు, అల్లీపూర్,ఇటిక్యాల సహకార కేంద్రాల వద్ద యూరియా కోసం రైతులు అధిక సంఖ్యలో బారులు తీరారు.గంటల తరబడి కేంద్రాల వద్ద నిలబడి నప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో, క్యూ లైన్‌లో చెప్పులు పెట్టి మరి నిరీక్షించారు.ఓ పక్క అధికారులు యూరియా కొరత లేదంటూనే రైతులకు కృత్రిమ కొరత ఎందుకు సృష్టిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వేలు ఖర్చు పెట్టి పంటలు సాగు చేస్తున్న మా రైతులకు అందుబాటులో ఎరువులు ఎందుకు ఉంచడం లేదని సంబంధిత అధికారులను నిలదీశారు. ఒక్కొక్క రైతు మూడు నుంచి ఐదు ఎకరాల కు పైగా పంటలు సాగు చేస్తే,ఒక్కో రైతుకు ఎకరాన ఒక్క బస్తా కూడా పూర్తిస్థాయిలో అందడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటల ప్రారంభ దశలోనే రైతులకు ఎరువులు అందకపోతే పంటల దిగుబడి ఎలా వస్తుంది అన్నదాత ఎలా బాగుపడతాడు అని రైతులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. రాయికల్ మండలంలో 32 గ్రామాల రైతులు ఎక్కువగా వ్యవసాయ ఆధారంగానే జీవిస్తున్నారు. వ్యవసాయ పనుల్లో భాగంగానే అధిక మొత్తంలో వరి, మొక్కజొన్న,పసుపు,పత్తి తదితర పంటలను సాగు చేస్తున్నారు.వ్యవసాయ అధికారుల ముందస్తు కార్యాచరణ లేకపోవడమే కారణమని రైతులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఇంచార్జీ మంత్రి, సంబంధిత జిల్లా ఉన్నతాధికారుల స్పందించి రాయికల్ మండల రైతులకు సరిపడ యూరియాను అందజేయాలని రైతులు కోరుతున్నారు.

# శుక్రవారం సభలతో మహిళల్లో చైతన్యం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ప్రతి పల్లెలో శుక్రవారం సభలు నిర్వహించి మహిళా సంక్షేమంపై అవగాహన కల్పించడం ద్వారా మహిళల్లో చైతన్యం నిండుతోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.శంకరపట్నం మండలం వంకాయగూడెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో శుక్రవారం సభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాలలో చిన్న చిన్న వేదికలు ఏర్పాటు చేసి శుక్రవారం సభ ప్రారంభించామని తెలిపారు. ఈ సభల ద్వారా గ్రామస్థాయిలో ప్రతి మహిళకు పోషణ, ఆరోగ్యం తదితర విషయాల పట్ల అవగాహన వస్తోందని అన్నారు. మహిళ తనతో పాటు తన పిల్లల పోషణ ఎలా ఉందో తెలుసుకోగలుగుతుందని




వివరించారు. మహిళలకు చదువు కూడా ఎంతో అవసరమని, చదువు ఆపేసిన మహిళ 10వ తరగతి ఇంటర్ ఓపెన్ స్కూల్లో చేరాలని సూచించారు. తద్వారా తమ పిల్లల క్రమశిక్షణకు మార్గదర్శకం చేయవచ్చని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అక్కడ అన్ని వసతులు ఉంటాయని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బీపీ షుగర్ వంటి అన్ని వ్యాధులకు పరీక్షలతో పాటు గోలీలు ఉచితంగా ఇస్తారని తెలిపారు. నెల నెల మందులు వాడేవారు ఆరోగ్య సిబ్బందికి తెలియజేస్తే ఇంటి వద్దకే మాత్రలు అందజేస్తారని అన్నారు. గ్రామంలోని ప్రతి మహిళ ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ అయిన మహిళకు చీర బహుకరించారు. ఈ సందర్భంగా కూరగాయలతో చేసిన పోషణ విఘ్నేషునికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్య అధికారి వెంకటరమణ, సిడిపిఓ శ్రీమతి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, మెడికల్ ఆఫీసర్ శ్రవణ్ పాల్గొన్నారు.

# జిల్లాలో గిరిజన అభివృద్ధి శాఖలో ఖాళీలు భర్తీ చేస్తాం

## - సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

సూర్య జగిత్యాల ప్రతినిధి

జగిత్యాల జిల్లాలో గిరిజన అభివృద్ధి శాఖలో ఖాళీలను వారం రోజుల్లో భర్తీ చేస్తామని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ అలగు వర్షిని, జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టి రెండు నెలల 20 రోజులయ్యిందన్నారు. ఇప్పటి వరకు తనకు కేటాయించిన శాఖలు ముఖ్యమంత్రి వద్ద ఉండేవన్నారు. నిధుల కేటాయింపు జరుగగానే తన శాఖల అభివృద్ధికి కేటాయిస్తానని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరి అలగు వర్షిని మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో మండలాల వారిగా 23 అబిడేషన్ తాండాలు గుర్తించారు.



పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికయింది విద్యా, వైద్యం, విద్యుత్, రోడ్లు, మంచినీటి వసతి, డ్రైనేజ్ , మొదలైన అంశాల వారిగా ఉన్నటువంటి వసతులు, వాటి స్థితిపై అధికారులు సమర్పించిన నివేదికలకు పరిశీలించినారు. అలాగే గిరిజన గ్రామ పంచాయతీ లోని ప్రతి తండాకు అనుసంధానం లేని రోడ్లు, సిసి రోడ్లు నిర్మాణము, పారశాలలలో తరగతి గదులు, వంట గది టాయ్ లెట్స్ నిర్మాణము, అంగన్ వాడి కేంద్రాల భవన నిర్మాణము, కమ్యూనిటి భవనములు, మహిళాశక్తి భవనములు, విద్యుత్, వీది దీపాల సదుపాయములు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ఏర్పాటు, పశువైద్య శాలల నిర్మాణము, లైబ్రరీలు, బస్ షెల్టర్స్ ఏర్పాటు మొదలైన అన్ని రకాల మౌళిక వసతుల నిర్మాణము కొరకు కావలసిన నిధులు రూ. 81 కోట్లు అంచనాలను సమీక్షించి, అంశాల వారిగా వాటి కాలసిన నిధులను మంజూరి చేయడం జరుగుతుందని తెలిపినారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కే రాజ్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్, ఆర్డివో మధుసూదన్, కలెక్టరేట్ ఏవో షాధాబ్ హాకీం తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్ షిప్‌ల విడుదల కోసం వినాయకుడికి వినతి పత్రం

సూర్య, హుజురాబాద్

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో వినాయక విగ్రహానికి వినతి పత్రం ఏబివిపి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోస్కుల అజయ్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అజ్ఞానం తొలగించి, తగిన బుద్ధి ప్రసాదించి విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ విడుదల చేసేలాగా దీవించాలని వినాయకుడిని వేడుకోవడం జరిగింది అని అన్నారు. ప్రభు త్వాలు మారిన విద్యార్థుల గోసలు మారడం లేదని, ఆరు పథకాల పేరిట రాష్ట్రాన్ని ఆగం చేసిండు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని, విద్యార్థులకు రావలసిన ఫీజులను రూ. 8300 కోట్లను పెండింగ్ లో పెట్టి తద్వారా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విదార్థుల దగ్గరి నుండి వసూలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అధికారులు, మంత్రులు పేపర్ల



ప్రకటనలకే తప్ప సమస్య పరిష్కారం జరిగిన దాఖలాలు లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొయ్యల అంజి, సంయుక్త కార్యదర్శి శ్రీశాంత్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను, స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. రోగులకు కావలసిన మందులు. (మెడిసిన్)అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలో ఎంత మంది ఇన్ ఔట్ పేషెంట్ వస్తున్నారో ఆరా తీశారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఔట్ పేషంట్ లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలన్నారు. రోగి లక్షణాలు రికార్డు చేయాలని ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఆర్ఎంఓ డాక్టర్ రామకృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఏసిబి అధికారులకు పట్టుబడ్డ పంచాయితీ కార్యదర్శి

(మొదటి పేజీ తరువాయి)

పరచనున్నట్లు తెలిపారు.

**- టపాసులు కాల్చిన గ్రామస్థులు ...**

అవినీతి పరుడైన పంచాయితీ కార్యదర్శి నాగరాజు ను ఏసిబి అధికారులు పట్టుకోవడంతో ఆనందోత్సవంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

**- ప్రతి పనికి కార్యదర్శి లంచం డిమాండ్...**

గ్రామములో పంచాయితీ కార్యదర్శి నాగరాజు మరణ ధృవీకరణ పత్రం, ఇంటి నంబరు, ఇందిరమ్మ గృహాల ఫోటో క్యాప్చరింగ్, రెండో విడత దళిత బంధు యూనిట్ అనుమతి కోసం వేల రూపాయలు లంచాలు తీసుకున్నాడని అదే గ్రామానికి చెందిన కొమ్ము శ్యామ్ కుమార్ తో అనేక మంది ఎంపిడిఓ, ఎంపిఓ లకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**- నిబంధనలు ఉన్న ఇబ్బందులకు గురిచేస్తున్న కార్యదర్శులు...**

వీణవంక మండలంలోని రెడ్డిపల్లి, పోతిరెడ్డి పల్లి పంచాయితీ సెక్రటరీలు మరణ ధృవీకరణ పత్రాలు, ఇంటి నంబరు మార్పిడి తో పాటు తదితర పనులు నిబంధనల ప్రకారం ఉంది. దరఖాస్తు చేసుకునే వారిని నెలల తరబడి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయా గ్రామాల వారు తెలిపారు. వీరిపై సంబంధిత ఎంపిడిఓ, ఎంపీఓ కు ఫిర్యాదు లు స్పందించ లేదని తెలిపారు.

# పోలీసుల మానవత్వం

## - పోగొట్టుకున్న పర్సును తిరిగి అప్పగించిన హోంగార్డు

సూర్య కరీంనగర్



విధి నిర్వహణలో ఉన్న పోలీసులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం కరీంనగర్ మార్కెట్‌లో ఒక వ్యక్తి పోగొట్టుకున్న పర్సును తిరిగి అప్పగించి తమ నిజాయితీని నిరూపించుకున్నారు. మార్కెట్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహం సమీపంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఎ. నర్సయ్యకు ఒక పర్సు దొరికింది. దానిని పరిశీలించగా, అందులో రూ. 6500 నగదు, 8 వ్యక్తిగత మరియు బ్యాంక్ కార్డులు ఉన్నాయి. కార్డులపై ఉన్న వివరాల ఆధారంగా అది మానుకొండూరు మండలం, గంగిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిదిగా గుర్తించారు.అనంతరం, ట్రాఫిక్ ఎస్సై సురేష్ సమక్షంలో ఆ పర్సును దాని యజమానికి సురక్షితంగా అందజేశారు. పోలీసుల నిజాయితీ, అంకితభావం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# భారీ వర్షాలలతో మూలవాగుకు జలకళ

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని బతుకమ్మ తెప్ప వద్ద ములవాగులో గంగమ్మ తల్లికి చీర కుంకుమ పసుపుతో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ మూల వాగు వద్ద పరవళ్ళు తొక్కుతున్న గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని గంగమ్మ తల్లిని వేడుకున్నామన్నారు. సృష్టిలో నీటి కున్న ప్రాముఖ్యత నిర్వచించలేనిదనీ, రాష్ట్రంలోని ప్రాజెక్టులన్ని జలకలతో కలకలదుతున్నాయన్నారు. భారీ వర్షాలు పడిన ఆనాడు కాంగ్రెస్ పార్టీ నిర్మించిన నాగార్జున సాగర్ శ్రీరామ్ సాగర్ కడెం వంటి అనేక ప్రాజెక్టు చెక్కు చెదరకుండా ఉన్నాయనీ, లక్ష కోట్లతో నిర్మించామని గొప్పలు చెబుతున్న కాలేశ్వరం కృంగిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మొదటి నుండి ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులను కడుతుందన్నారు. నర్మాల వద్ద పలువరు వరదలో చిక్కుకుంటే కేటీఆర్ వచ్చి రాజకీయాల గురించి మాట్లాడారని, వరదల్లో చిక్కుకున్న వారికి సహాయం చేయడం మరిచిపోయి కేటీఆర్ రాజకీయాలు మాట్లాడరని అన్నారు. కేటీఆర్



వచ్చేటప్పుడికే హెలికాప్టర్‌లు వచ్చి బాధితులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారనీ,సందర్భం కాకున్నా కేటీఆర్ బురద రాజకీయాలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేశారని, చక్రవర్తిల రాష్ట్రాన్ని ఫామ్ హౌస్ నుండి పరిపాలించింది మీ నాన్న కాదా అని ప్రశ్నించారు.రాష్టాన్ని అప్పుల కుప్పలుగా మార్చిన మీరా మా గురుంచి మాట్లాడేదని, వరద పరిస్థితి చూస్తుంటే కేటీఆర్ వైఫల్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుందన్నారు. పది సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ కనీసం బ్రిడ్జిలను కూడా నిర్మించలేకపోయారని, వరదలకు మీ అసమర్ధత కారణం కాదా ప్రశ్నించారు. నా చర్మం వలచి సిరిసిల్ల ప్రజలకు చెప్పులు కుట్టిస్తానని పెద్ద పెద్ద మాటలు మాట్లాడి కనీసం బ్రిడ్జిలు కూడా కట్టలేకపోయాడనీ, ప్రకృతి వైపరీత్యం వల్ల వరదలు వస్తే సహాయం చేయవలసింది పోయి అక్కడ కూడా మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శిస్తున్నారన్నారు. మీ హయాంలో ప్రజలు తల్లడితే పట్టించుకోలేదని,రాష్ట్రం చల్లగా ఉండాలని కోరుకోవాలి కానీ రాష్ట్ర నాశనం కోరుకుంటున్నారు బిఆర్ఎస్ వారు అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కాలేశ్వరం ప్రాజెక్టుపై చర్చిస్తున్నామనీ, గుమ్మడికాయ దొంగ ఎవరంటే భుజాలు తాడుముకున్నట్లుగా కేసీఆర్ కేటీఆర్ కోర్టుకు వెళ్లి కాళేశ్వరం విచారణపై స్టే ఇవ్వాలని అడిగారని, మీరు తప్పు చేయనప్పుడు మీకు ఎందుకు భయం అన్నారు. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి కాలేశ్వరం పై చర్చిలో పాల్గొనాలని, బీసీ ఘోస్ నివేదికను కూడా తప్పుపడుతున్నారన్నారు. కెసిఆర్ హరీష్ రావును పిసి గోస్ కమిషన్ ఒక్కొక్కరిగా విచారించిందని, బిఆరెస్ పరిపాలనలో వారి చేసినవి అన్ని స్కాములే అన్నారు. కాలేశ్వరం గోర్లు బర్లు చాపలు వేటిని వదలకుండా అన్ని స్కాం చేశారని గుర్తు చేశారు.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

**- బిజెపి మండల అధ్యక్షుడు బాలాజీ**

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలన్నారు. అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం వెంకట్రావుపేట, బావుసాయిపేట గ్రామాల మధ్య ప్రవహిస్తున్న మూలవాగు పరిశీలించారు. వర్షాకాలం కారణంగా వాగులు పొంగి పొర్లుతున్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు రావద్దని ప్రజలకు సూచించారు. కరెంట్ బావి మోటార్ల వద్ద రైతులు జాగ్రత్త వహించాలని అయన సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు,జిల్లా కౌన్సిల్ మెంబర్ గోట్టే రామచంద్రం, మాజీ వైస్ ఎంపీపీ తీగల రవీందర్ గౌడ్,మాజీ సర్పంచ్ జవ్వాజి తిరుపతి గౌడ్, సీనియర్ నాయకులు పురుషోత్తం రావు, జింక వెంకటి,మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, ఉపాధ్యక్షులు చింతల పరుశురాం, చీకటి మధు,సోషల్ మీడియా కన్వీనర్ జలంధర్ యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలతో బెంబేలు

**సూర్య, రుద్రంగి**



రుద్రంగి మండలంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. మండలంలోని బడితండా గ్రామంలో శుక్రవారం ప్రధాన వీధుల గుండా కుక్కలు గుంపులుగా తిరుగతూ స్వైర విహారం చేస్తున్నాయి. కుక్కల బెడద కారణంగా ఇంటి నుండి బయటకు రావడానికి విద్యార్థులు, పిల్లలు, వృద్ధులు, వ్యవసాయానికి వెళ్లే మహిళలు భయాందోళన చెందుతున్నారు. వీధి కుక్కల దాడుల్లో జరిగే ప్రమాదాల గురించి వార్తల్లో చుస్తూన్నామని అధికారులు స్పందించి. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గంగమ్మ తల్లికి గంగపుత్రుల తెప్పోత్సవం

**- డప్పు చప్పులతో ర్యాలీ**

**సూర్య, వేములవాడ**



గత రెండు రోజులుగా వేములవాడ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వేములవాడ పట్టణంలోని మూలవాగు ఉదృతంగా ప్రవహిస్తోంది. ఈ సందర్భంగా పట్టణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గంగపుత్రులు పట్టణంలో డప్పు చప్పుల మధ్య ర్యాలీ నిర్వహించి, గంగాభవాని నామస్మరణతో మూల వాగులో తెప్పోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగపుత్రులు మాట్లాడుతూ గంగమ్మ తల్లి దయవల్ల పాడి పంట సమృద్ధిగా పండి, చేపలు వృద్ధి చెంది గంగపుత్రులు ఆర్థికంగా ఎదిగే విధంగా గంగమ్మ తల్లి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సొసైటీ అధ్యక్షులు పంపరి శంకర్, సంఘం అధ్యక్షులు కూర పర్షయ్య, ఉపాధ్యక్షులు కూర ఎల్లయ్య,గౌరవ అధ్యక్షులు పంపరి దేవయ్య, కూర దేవయ్య, కూర జంపయ్య, సంఘ సభ్యులు పంపరి అశోక్ ,కూర దేవేందర్, దివిటి గణేష్, పంపరి గోపాల్, మహిళా సంఘ సభ్యులు, కుల సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ పర్యటన విజయవంతం చేయాలి

**- బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని స్థానిక భీమేశ్వర గార్డెన్‌లో ముఖ్య కార్యకర్తల, బూత్ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాపేల్లి శ్రీధర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 3 బుధవారం రోజున కరీంనగర్ నగరానికి మొదటిసారిగా విచ్చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీనియర్ బిజెపి నేత ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ బండి సంజయ్ సూచనల మేరకు రాష్ట్ర అధ్యక్షులు పదవి స్వీకరించిన తర్వాత మొదటిసారిగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా బూత్ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పట్టణ కార్యకర్తలు, పట్టణ కమిటీ సభ్యులు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో దెబ్బతిన్న వరి పంట

**- నర్మాలలో నీట మునిగిన వరి పొలాలు**
**- ఆదుకోవాలంటున్న అన్నదాతలు**

**సూర్య, గంభీరావుపేట**



భారీ వర్షాలతో మండలకేంద్రంతో పాటు నర్మాల, కోళ్లమద్ది లింగన్నపేట, మల్లారెడ్డిపేట తదితర గ్రామాలలో భారీగా వరి పంట నీట మునిగింది. కొన్నిచోట్ల వరదకు పూర్తిగా వరి తుడిచిపెట్టుకుపోయింది. అప్పుడే నాటు వేసిన దశలో ఉన్న వరి వరదకు కొట్టుకుపోయింది. కాలువలో బ్యాక్ వాటర్ కారణంగా ఇంకొన్ని చోట్ల చేన్లలో రోజుల తరబడి నిలుస్తున్న నీటితో పచ్చని పంటలు నల్లగా మారిపోతున్నాయి. ఈ విధంగా మండలంలో కొన్ని ఎకరాల్లో పంటలకు తీవ్ర నష్టం జరిగింది. లక్షలు పెట్టుబడి పెట్టి రెక్కల కష్టమట్టిపాలైందని, వరదకు పొలాలు చేల గెట్లు కొట్టుకుపోయి ఎక్కడికక్కడ భారీగా ఇసుకమేటలు వేయడంతో అదంతా తొలగించటం అదనపు భారం అవుతుందని, ఇది తమకు భారీ నష్టమని దీని నుంచి తాము ఎలా కోలుకునేదని రైతులు తలలు పట్టుకుంటున్నారు. మండలంలోని గ్రామాలలో పంట నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని అన్నదాతలు కోరుతున్నారు.

## దాతల సహకారంతో వాటర్ ప్లాంటు బహూకరణ

**సూర్య, చందుర్తి**



ప్రాథమిక పాఠశాల సనుగులలో చదువుతున్న విద్యార్థులకు సురక్షిత మంచి నీరు అందించడానికోసం సనుగుల గ్రామ యువ త ముందుకు వచ్చి ఫిల్టర్ వాటర్ ప్లాంట్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మాట్లాడు తూ పాఠశాలకు అవసరం ఉన్న మౌళిక వసతుల కోసం గ్రామ యువత అన్ని అవసరాల్లో ముందుండి సహకరిస్తున్నారని ప్లాంటు విష యంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేషారు. ఈ కార్య క్రమంలో బొడిగె అనిల్, గంగదర సురేష్, లింగంపల్లి సత్యం, చింతపల్లి సురేష్ రెడ్డి, అంజయ్య, పిట్ల శ్రీనివాస్ ముస్తాఫా, రామిని సాయి, జవ్వాజి నాగరాజు శత్రులాల్,గంట కొమురయ్య, బూర్ల రెడ్డి, పొలాస లాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసన్ని కల్గిస్తాయి

**- ప్రధానోపాధ్యాయులు జితేందర్**

**సూర్య, చందుర్తి**



క్రీడలు విద్యార్థిని విద్యార్థులలో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక వికాసం ఎంతగానో ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జితేందర్ అన్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా నిర్వహించే నేషనల్ స్పోర్ట్స్ డేలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు కబడ్డీ, కోకో, షార్ట్ పుట్ అథ్లెటిక్స్ నిర్వహించి భారతి ఫౌండేషన్ సౌజన్యంతో బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఈటీ అశోక్ మాట్లాడుతూ అసలు హాకీ భారత జాతీయ క్రీడగా ఎలా మారిందో దాని ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల్ రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్, పావని, బనాజి, మహేష్, శ్రీనివాస్, శ్రీనివాస్, కార్తీక్, సాగర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణంలో కొలువుదీరిన గణనాథులు

**సూర్య కోరుట్ల టౌన్**



భీముని దుబ్బ యూత్ 8 ఫీట్ల భారీ వినాయకుడు



గరుడ బాయ్స్ 24 పీట్ల ఎత్తుగల గణపతి



యువ భారత్ ఫ్రెండ్స్ యూత్



వారాహి యూత్ 18 పీట్ల గణపతి

# ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**- అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత అన్నారు. శుక్రవారం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ -2010 యొక్క జిల్లా స్థాయి సమావేశం అడిషనల్ కలెక్టర్ ఛాంబర్లో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ కచ్చితంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవడం కంపల్సరీ అని, రిజిస్ట్రేషన్ సమయంలో పొందుపరిచిన డాక్టర్స్, పారామెడికల్ స్టాఫ్ మాత్రమే సేవలు అందించాలని ఎవరైనా వెళ్ళిపోయిన కానీ కొత్తగా చేరినచో డాక్టర్లను గాని స్టాఫ్‌ను గాని ఆడ్ చేయించుకోవాలని తెలిపారు.



జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ కొత్తగా 23 అప్లికేషన్లు రిజిస్ట్రేషన్ కోసం వచ్చాయని తెలిపారు. అందులో 8 ఫిజియోథెరపీక్ సెంటర్స్, 8 ఆయుష్ సెంటర్లకు బయో మెడికల్ వేస్ట్‌కు సంబంధించిన సర్టిఫికెట్స్ లేనందువలన రిజెక్ట్ చేయడం జరిగిందనీ, మిగతా ఏడు సెంటర్లను తనిఖీ చేసి అన్ని సక్రమంగా ఉన్నాయని నిర్ధారించుకొన్నమని వారికి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ధర్మపురిలో రెండు ప్రైవేటు హాస్పిటల్స్ రిజిస్ట్రేషన్ చేసుకోకుండానే ప్రారంభించినందువలన వారికి నోటీసులు జారీ చేసి హాస్పిటల్స్‌ను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. వర్షాలు, వరదల ఉధృతి వలన శానిటేషన్ మందగించి దోమలు పెరిగే ఆస్కారం ఎక్కువగా ఉందని కావున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ మిక్కిలి అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫలిఖాన్, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ పర్యవేక్షకులు కుతుబుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్ పాల్గొన్నారు.

## పద్మనాయక కళ్యాణ మండపంలో ఘనంగా కుంకుమ పూజలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో ప్రతిష్ఠించిన వినాయకుని వద్ద శుక్రవారం వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. తిగుళ్ల విశ్వనాథ శర్మ ఆధ్వర్యంలో మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించారు. వెలమ సంక్షేమ మండలి, జగిత్యాల అధ్యక్షులు అయిల్నేని సాగర్ రావు, ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణు గోపాల్ రావు, ఉపాధ్యక్షులు బండారి దివాకర్ రావు, సురిగినేని కమలాకర్ రావు, కోశాధికారి వెన్నమనేని కృష్ణ రావు ,సంఘటిత కార్యదర్శులు అయిల్నేని రవీందర్ రావు, ఇమ్మానేని ప్రశాంత్ రావు, కార్యవర్గ సభ్యులు మేన్నేని సురేందర్ రావు,తాండ్ర అనిల్ రావు, యాచమనేని అజయ్ రావు, మెన్నేని ప్రవీణ్ రావు, కళకుంట్ల రాంప్రసాద్, పునుగోటి సురేందర్ రావు, మహిళా కమిటీ సభ్యులు బల్మూరి సరళ, బోయిన్పల్లి హరిప్రియ, అయిల్నేని శ్రీలత, సలహా మండలి సభ్యులు వొద్దినేని పురుషోత్తం రావు, ముప్పాళ్ళ రామచంద్రరావు ఉత్సవ కమిటీ అధ్యక్షులు సాగి రామారావు, ప్రధాన కార్యదర్శి మాదాడి సతీష్ రావు, ఉపాధ్యక్షులు సత్యం రావు, రమేష్ రావు, సంతోష్ రావు, కోశాధికారి పైడిపల్లి సత్యనారాయణ రావు, కార్యవర్గ సభ్యులు ఎం శ్రీనివాసరావు, నర్సింగరావు, రవీందర్ రావు, శ్రీనివాసరావు 400 మంది మహిళలు పాల్గొన్నారు.

## గణనాధులను ధర్శించుకున్న ఎమ్మెల్యే సత్యం

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలో వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్టిం చిన వినాయక విగ్రహ మండపాలను చొప్పదండి శాసన సభ సభ్యులు మేడిపల్లి సత్యం దర్శించుకున్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కొడిమ్యాల మండలంలో ఎంతో భక్తి శ్రద్దలతో ఘనంగా వినాయకుడి నవ రాత్రులు నిర్వహించడంలో యువత చూపుతున్న ప్రత్యేక చొరవను అభినందించారు. ఆ లంబోదరుడి ఆశీస్సులు అందరిపైన ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, కొండగట్టు ఉత్సవ కమిటీ సభ్యులు కోదూరి రాజేష్, జిల్లా యువజన అధ్యక్షులు ముత్యం శంకర్,మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ యంపిటీసీ జామల్పూరి రాజేశ్వరి రాజేందర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు



వినోద్ రెడ్డి, నాయకులు చంద్రమోహన్ రెడ్డి, ప్రసాద్, గోల్కొండ రాజు, గుడి రమణ, సాయి, రంజిత్, నిఖిల్, శ్రీనివాస్, నరేష్ పాల్గొన్నారు.

## గణపతికి 108 బోగాలతో పూజ

**- లలితామాత ఆలయంలో లలితా సహస్రనామ పారాయణం**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలోనే 108 శ్రీ చక్రాలతో లలితామాత అమ్మ వారి దేవాలయం జగిత్యాల రూరల్ మండలం పొలాసలో కొలువై ఉండగా ప్రతి శుక్రవారం మహిళలు శ్రీ లలితా మాత సహస్ర నామ పారా యణం చేయడమే కాకుండా శ్రీ చక్రాలకు కుంకుమ పూజ నిర్వహించారు. 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితా మాతా దేవాలయంలో నెలకొల్పిన గణపతికి 3వ రోజు మాతలు 108 బోగాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 10 గంటల నుండి శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం మణిద్వీప వర్ణన పారాయణం 11 గంటలకు కుంకుమ అర్చన చేశారు. భక్తులు నక్షత్ర హారతి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లలితా మాత దేవాలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్యలు, ట్రస్ట్ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, పాంపట్టి సులోచన, ఉటూరి కళ్యాణి, మార రాజేశం,ఆడెపు వనజ, ఉటూరి అర్చన, ప్రసన్న, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## టైగర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో గల టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో గణపతి మంటపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలతో పాటు నాయకులు బేర మహేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోరుట్ల మండలానికి 18.82 మెట్రిక్ టన్నుల యూరియా మంజూరు


**- వ్యవసాయ శాఖ అధికారి**

**సూర్య కోరుట్ల రూరల్**

యూరియా పంపిణీ కేవలం ఎలక్ట్రానిక్ ఇపిఒఎస్ మెషిన్ ద్వార పంపిణీని చేయబడును, స్వయంగా వ్యవసాయ భూమి కలిగిన రైతు మాత్రమే వేలి ముద్ర మెషిన్ నందు వేసి తీసుకోవాలి. కానీ రైతులు తమతో పాటు సహచర రైతుల, కౌలు రైతులు వారి యజమానులు పట్టా పాసుపుస్తకాలు తీసుకొని వచి లైన్‌లో నిలబడుతున్నారు. కౌలు రైతు వచి యూరియా తీసుకునే సమయంలో యజమాని రైతుకు ఓటీపీ వెళ్ళి అది ఇక్కడ ఉన్న ఇంటిలోఇపీఓఎస్ మెషిన్ నందు ఎంటర్ చేయడంలో ఆలస్యం జరుగుతుంది. కొందరు రైతుల ఇతర రైతుల పట్టా నక్కలు తీసుకొని వచ్చి వారి కోట కూడా తమకే ఇవ్వాలని కోరుతున్నారు, క్యూ పద్ధతి తో సంబంధం లేకుండా తమకే ముందు ఇవ్వాలని గొడవ చేస్తున్నారు. పైన తెలిపిన కారణాల వల్లనే కానీ, యూరియా కొరత, ఎవరి నిర్లక్ష్యం వల్ల ఆందోళన జరగడం లేదు. ఇప్పటి దాకా కోరుట్ల మండలానికి 1882 మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగింది. సెప్టెంబర్ మాసానికి 400 టన్నుల యూరియా అలాట్మెంట్ ఉన్నది. కావున రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందవద్దని తెలియజేస్తున్నాము. సోషల్ మీడియాలో వచ్చు నకిలీ వార్తలను నమ్మవద్దని ఈ నెలకు అవసరమైన యూరియా ను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకుడు

**సూర్య మేడిపల్లి/భీమారం**



భీమారం మండల కేంద్రానికి చెందిన అల్లి గంగరాజు కాలు ఇన్ఫెక్షన్‌కు గురియై హాస్పిటల్లో చేరగా అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని డాక్టర్లు సూచించారు. ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరం కాగా అదే గ్రామానికి చెందిన చెక్కపల్లి రఘు అనే యువకుడు అవసరమైన రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ అత్యవసర సమయంలో పేషంట్లను ఆదుకునేందుకు ఐదుసార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు. రఘుకు పేషెంట్ బంధువులు కృతజ్ఞతలు తెలుపగా గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శనివారం 30 ఆగస్టు 2025



# సర్కార్ బడుల్లోనే నాణ్యమైన విద్య

## - ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి - ఎమ్మెల్యే విజయ రమణారావు

సూర్య- సుల్తానాబాద్

సర్కార్ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు రూ.1 కోటి 40 లక్షల నిధులతో నూతనంగా 9 గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను చదువుకున్న ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కాలేజ్ పూర్వ విద్యార్థిగా ఉండి ఎమ్మెల్యేగా ఇదే హైస్కూల్ భవనాలకు శంకుస్థాపన చేయడం, అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. హైస్కూల్, కాలేజ్ ని ఎంత సాధ్యమైతే అంత వరకు అభివృద్ధి చేస్తానని అన్నారు. హైస్కూల్ స్టూడెంట్స్‌పై అంతస్తులో ఇప్పుడున్న గదుల వల్ల శబ్ద కాలుష్యం, అసౌకర్యం ఉన్నందున కొత్త తరగతి గదుల భవన సముదాయాన్ని నిర్మిస్తున్నట్టు చెప్పారు. హైస్కూల్‌లో విద్యార్థుల సంఖ్య



పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. క్వాలిఫైడ్, ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులు ఉండే ప్రభుత్వ స్కూల్లోనే పిల్లలను చదివించాలని ఆయన కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలతో హైస్కూల్ ను తీర్చి దిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, హెచ్ఎం రత్నాకర్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఎంఈఓ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ రమేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, పన్నాల రాములు, ఎం రవీందర్, కుమార్ కిషోర్, అమిరిశెట్టి రాజలింగం, అమిరిశెట్టి తిరుపతి, పల్ల సురేష్, పడాల అజయ్ గౌడ్, సత్యనారాయణ రావు, మాజీ కౌన్సిలర్లు రాజయ్య, రఫీక్, మార్కెట్ డైరెక్టర్ నన్ను, మొబీన్, చందు, కాలేజ్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.



# విద్య, వైద్య, పారిశ్రామిక రంగాల్లో అగ్రగామిగా రామగుండం

## - రూ.6.16 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన - రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

సూర్య-గోదావరిఖని

విద్య, వైద్య, పారిశ్రామిక రంగాల్లో అగ్రగామిగా రామగుండం నగరాన్ని నిలిపేందుకు కృషి చేయడం జరుగుతుందని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సుమారు రూ.6 కోట్ల 16 లక్షల 50 వేల తో చేపట్టబోయే అభివృద్ధి పనులకు ఆయన వేర్వేరుగా శంఖుస్థాపన చేశారు. ట్రాన్స్ ఫర్ డ్యూటీ నిధులు రూ.1.59 కోట్ల అంచనా వ్యయంతో రమేష్ నగర్, జవహర్ నగర్, ద్వారకా నగర్, ఎన్.టి.ఆర్ నగర్, కాకతీయ నగర్, గణేష్ నగర్‌లలో చేపట్టబోయే అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణపనులకు, అడ్డగుంటపల్లిలో రూ.1.97 కోట్ల అంచనా వ్యయంతో ఇందిరమ్మ కాలనీ, అన్నపూర్ణ కాలనీ, కృష్ణా నగర్, శ్రీరామ్ నగర్ కాలనీ, మల్కాపూర్, ప్రశాంతి నగర్ లలో నిర్మించనున్న యుజిడి పనులకు, అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ (అన్నపూర్ణ కాలనీ), టియుఎఫ్ ఐడిసి నిధులు రూ.2.60 కోట్లతో నిర్మించనున్న పండ్ల మార్కెట్‌కు గాంధీ నగర్ గోశాల వెనుక ఖాళీ స్థలంలో శిలా ఫలకం ఆవిష్కరించి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నగరంలో సుమారు రూ.230 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ రూపుదిద్దుకోబోతుందని చెప్పారు. రామగుండం ఐటిఐని అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్‌గా అప్ గ్రేడ్ చేసి అత్యాధునిక కోర్సులను ప్రవేశ పెట్టినట్లు చెప్పారు. సింగరేణి వైద్య కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాల, పారా మెడికల్ కళాశాల ఏర్పాటవుతున్నాయని, యూనివర్సిటీ పిజి సెంటర్‌లో ఎంబిఎ, ఎంసిఎ కోర్సుల కొరకు కొత్త భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సార్వజనీక ఆసుపత్రి కి సుమారు రూ.200 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో కొత్త భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయని, గుండె జబ్బులతో పాటు అన్ని రకాల అత్యవసర వైద్య సేవలు ఇక్కడే అందేలా స్పెషలిస్ట్ వైద్యులతో పాటు అత్యాధునిక వైద్య యంత్రాలను కూడా అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. సుమారు రూ.60 కోట్ల అంచనా వ్యయంతో యంత్రాలను అందుబాటులోకి తెస్తున్నారని, ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రూ.55 వేల కోట్ల అంచనా వ్యయంతో 3X800 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్ట్ తో పాటు మూత పడిన బి-పవర్ స్టేషన్ స్థానంలో కొత్తగా 800 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు కావడం జరుగుతుందని వివరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల ప్రకారం రామగుండం నగరం లో సానిటేషన్ కు అత్యంత ప్రాధాన్యత నిస్తూ ముందుగా భూగర్భ మురుగు నీటి కాలువల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. త్వరలోనే దాదాపుగా అన్ని వీధులకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని అన్నారు. పనులన్నీ వేగంగా, నాణ్యతతో చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ శివానంద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, కొలిపాక సుజాత, ముస్తాఫా, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్ తదితరులతో పాటు స్థానిక నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మిర్యాల సేవలు గణనీయం

## - ఓసిపి-1 పి.ఓ జంగేటి

సూర్య, సెంటినరీ కాలనీ

సింగరేణి సంస్థలో మిర్యాల రాజి రెడ్డి సేవలు గణనీయమని ఓసిపి-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజ శేఖర్ అన్నారు. ఈ నెల 31వ తేదీన పదవీ విరమణ పొందుతున్న మిర్యాల రాజిరెడ్డి సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాజెక్ట్ అధికారి జంగేటి రాజశేఖర్ ప్రసంగిస్తూ



మంచి నాయకత్వ లక్షణాలు కలిగివుండి ప్రేమ ఆత్మకు ప్రతిరూపం రాజిరెడ్డి అని కొనియాడారు. క్లర్క్‌గా ఉద్యోగ ప్రయాణం చేస్తూ ఒక నాయకుడిగా ఒక అధికారిగా మంచి పేరు తెచ్చు కొని ఆదర్శప్రాయంగా నిలిచినారన్నారు. మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ సుదీర్ఘ ప్రయాణంలో మీ అందరి సహకారంతో ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో హక్కులు సాధించి పెట్టిన సందర్భాలను గుర్తు చేశారు. సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి సంస్థ మనుగడ కోసం, మన కుటుంబ సంక్షేమం కోసం కష్టపడి పని చేయాలని కోరారు. మీకు ఎప్పుడు ఎలాంటి ఇబ్బంది వచ్చిన ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్య క్రమంలో మేనేజర్ రావుల పాపయ్య, ఏఐటీయూసీ నుండి డిటిరావు, ఐఎన్టియుసి నుండి గడ్డం తిరుపతి, జక్కుల దామోదర్ రావు, నక్క రమేష్ తో పాటు అన్ని విభాగాల హెచ్ఓడిలు, ఎగ్జిక్యూటివ్స్, సూపర్వైజర్లు, వివిధ సంఘాల నాయకులు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణపతి హోమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

సూర్య, మంథని

మంథనిలోని రావులచెరువుకట్ట గణేష్ మండపం లో నిర్వహించిన గణపతి హోమము లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా ప్రభుత్వానికి శక్తిని ఇవ్వాలని గణపతి హోమంలో పాల్గొని, ఆ భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పథకాలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా, దుష్టశక్తులను తరిమివేసి, ప్రభుత్వాన్ని ముందుకు నడిపే విధంగా చూడాలని భగవంతుని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో అనుకోకుండా భారీ వర్షాలు కురవడం వల్ల ఉత్తర తెలంగాణలో కొన్ని జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లిందని, అదేవిధంగా పంట పొలాల్లో నీరు చేరి రైతాంగం నష్టపోయిందని, నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వపరంగా పరిహారం చెల్లించి, ఆదుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో రావుల చెరువు కట్ట పురోహితులు, గజానన మండలి సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



# వర్షాకాల సమస్యలపై పర్యటన

సూర్య, యైటింక్లయిన్ కాలనీ

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, 17వ డివిజన్‌లో వర్షాకాల సమస్యలను పరిశీలించే క్రమంలో వార్డు ఆఫీసర్ వడాల సాహిత్య, డివిజన్ ఇంచార్జ్ & కాంగ్రెస్ పార్టీ నాయకుడు అనుము రాములు, బీసీ సెల్ అధ్యక్షులు మెరుగు రాజేశం పర్యటించారు. ఈ సందర్భంగా సిద్ధార్థనగర్‌లో ఇళ్లలోకి చేరిన వర్షపు నీటిని స్వయంగా పరిశీలించి స్థానిక ప్రజలతో మాట్లాడారు. సమస్యపై స్పందించిన వారు, వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకుంటామని అని హామీ ఇచ్చారు.



# జేఎన్టీయూ కళాశాలలో ప్రత్యేక పూజలు

సూర్య, సెంటినరీ కాలనీ

మంథని జేఎన్టీయూ ఇంజనీ రింగ్ కళాశాలలో గణేష్ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇండోర్ గేమ్స్ షెడ్‌లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్, సింగరేణి సంస్థ ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్టు జిఎం కొలిపాక నాగేశ్వరరావు, జిఎం దేబ్బులాల్ బైద్య, సింగరేణి విభాగాల అధిపతులు, అధికారులు, ఎంపీడీవో శైలజ, ఎఇ మహేందర్ రెడ్డి, కాంట్రాక్టు అధ్యా పకులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మహా అన్నప్రసాదం అందజేశారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు.



# అజీమ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## - విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి మణికంఠ చారి

సూర్య, కాల్వ శ్రీరాంపూర్

హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా హిందువుల మహిళల పట్ల అసభ్యకరంగా స్టేటస్ పెట్టుకుని హిందువుల ముస్లింల మధ్య గొడవలు జరిగే విధంగా ప్రేరణ చేస్తూ స్టేటస్ లో పోస్టులు పెడుతున్న అజీమ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రకండ సహకార దర్శి ధరణి మణికంఠ చారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల హిందువుల మహిళలను కించపరుస్తూ వాట్సాప్ స్టేటస్‌లో అసభ్యకర మైన పోస్టులు పెట్టిన అజీమ్ ను వెంటనే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట కూస రాజు, కల్వల గణేష్, మంద రాకేష్, మున్సు శివరామకృష్ణలు ఉన్నారు.

# మున్సిపాలిటీ ముందు బిజెపి నాయకుల ధర్నా

## - సమస్యలపై ప్రశ్నిస్తే మున్సిపల్ కమిషనర్ అనుచిత వ్యాఖ్యలు

**సూర్య జమ్మికుంట**



మూడు నెలలుగా బిజెపి నాయకులు పట్టణంలో ఉన్న సమస్యలను మున్సిపల్ కమిషనర్‌కు తెలియజేస్తే పట్టించుకోలేదని నిన్నటి భారీ వర్షానికి ముంపు ప్రాంతాల్లో వరద నీరు చేరి ఇబ్బందులు పడితే స్పందించలేదని బిజెపి నాయకుల ఆరోపించారు ఈ విషయం పై కమిషనర్ ను పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు ప్రశ్నిస్తే నువ్వు డబ్బులు తే నేను అభివృద్ధి చేస్తా అంటూ వెటకారంగా మాట్లాడినట్టు ఆరోపిస్తూ బిజెపి నాయకులు కార్యకర్తలు మున్సిపాలిటీ ముందు ఆందోళన జరిపారు మున్సిపల్ కమిషనర్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, కమిషనర్ బయటకు వచ్చి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు మాట్లాడుతూ గత సంవత్సరం, ఈ సంవత్సరానికి ముందే రెండు సంవత్సరాల పన్ను వసూలు చేసి రాష్ట్రం లోనే పన్ను వసూలు లో మొదటి స్థానంలో నిలిచిందని, మూడు కోట్ల రూపాయలు పారితోషికం తీసుకున్న అని గొప్పలు చెప్పుకొంటున్న కమిషనర్ ఈ మూడు నెలలుగా ఒక్క రూపాయి కేటాయించి కొత్తగా కాలువలు నిర్మించ లేరా, వరద ముంపు ప్రాంతాల్లో అభివృద్ధి చేయడం నీకు ఇష్టం లేదా, లేక కమిషన్లు వచ్చే పనులే చేస్తారా అని నిలదీసారు. అభివృద్ధి పనులు కావాలంటే ఆఫీసులో కూర్చోవడం కాదు, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నని కలిసి నిధులు తెచ్చుకోవాలని సలహా ఇచ్చారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే ఇంకా ప్రజలను కలుపుకుని ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, రమా రెడ్డి, దొంతుల రాజ్ కుమార్, పల్లపు రవి, కైలాసకొటి గణేష్, బచ్చు శివన్న, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, కనుమల్ల లక్ష్మి, రాచపల్లి ప్రశాంత్, బూరుగుపల్లి రాము, శనిగరపు రవి, విజిగిరి రవిందర్, శ్రీవర్తి ప్రవీణ్, మురికి మహేష్, యాంసాని సమ్మయ్య, కురిమిల్ల అశోక్, ఆకుల పోచయ్య, మ్యాదరి శంకర్, విజేందర్, మంథని అశోక్, గుర్రం పరుశురాములు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

**సూర్య కొడిమ్యాల**



కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా మోడీ కానుక గా కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిల్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు అందులో భాగంగా మండలంలోని నాచుపల్లి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని లకు శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షులు బండ నర్సిహ రెడ్డి.ఏం ఈ ఓ శ్రీనివాస్ కలిసి సైకిలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా జిల్లా బాద్యులు వాసుదేవ రెడ్డి కౌన్సిలు మెంబెర్ చల్ల శ్రీనివాస్ రెడ్డి ాల్గొన్నారు.వాసుదేవ రెడ్డి మాట్లాడుతుతు.పార్లమెంట్ పరిధి లో జెడ్పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాల లో చదుకునే విద్యార్థులు పరీక్షలో అత్యధిక ఉతిర్ణత శాతం పెంచడం కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థులను ప్రోత్సహం అందించడం కొరుకు మోడీ గిఫ్ట్ పేరున సైకిల్ ఇస్తున్నారని. విద్యార్థులు ఉత్తమ ర్యాంకు సాధించి ఉజ్వలా భవిషత్ కోసం ఒక లక్ష్యం కోసం చదువు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది గ్రామంలో వివిధ యువజనా సంఘంల సభ్యులు, బీజేపీ భూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో గణపతి హెూమం

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో వినాయక నవరాత్రుల సందర్భంగా వినాయకునికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు,గణపతి హెూమం ఘనంగా నిర్వహించారు. ఈ హెూమంలో ఆధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్,ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ లు మాట్లాడుతూ వినాయక నవరాత్రులు అత్యంత వైభవంగా జరుపుకోవాలని,ఆ వినాయకుని కృపకు పాత్రులు కావాలని వారు పేర్కొన్నారు.అనంతరం త్రిశక్తి మాతకు అబిషేకాలు పూజలు నిర్వహించారు.హెూమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్,ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్,సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్,కోశాధికారిగా అడువాల ప్రభాకర్,కార్యకర్తలు గజ్జల శంకర్,గాజుల రమేష్,చింతకింది సత్యనారాయణ,కరెంటు విజయ్, కార్తీక్,రాంచరణ్, ప్రవీణ్, నరేందర్, అనిల్,సంతోష్,వినయ్,విశ్వతేజ,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషను ప్రోత్సహించాలి

**సూర్య కోరుట్ల రూరల్**



కోరుట్లలోని విశ్వశాంతి విద్యాలయంలో తెలుగు భాషాదినోత్సవంను నిర్వహించారు. వ్యావహారిక తెలుగు భాషకోసం ఉద్యమించి, తెలుగును అందరికీ దగ్గరచేసిన గిడుగు రామమూర్తి పంతులు జయంతి ఆగష్టు 29 పురస్కరించుకుని తెలుగుభాషా దినోత్సవాన్ని జరుపుకుంటామని ఉన్నత తరగతుల తెలుగు ఆచార్యులు కలకుంట్ల నితిన్ కుమార్ విద్యార్థినీవిద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తెలుగు భాషను కేవలం పండితులే కాకుండా సామాన్య ప్రజలకుకూడా దగ్గరయ్యేలా గిడుగు రామమూర్తి పంతులు కృషి చేశారని తెలిపారు. ఇతర భాషలను నేర్చుకుంటూనే తెలుగుభాష మీద కూడా పట్టు సాధించాలని విద్యార్థినీవిద్యార్థులను ఉద్దేశించి నితిన్ కుమార్ వివరించారు. ఈ సందర్భంగా తెలుగు భాష గొప్పతనంగురించి 5వ తరగతి విద్యార్థిని శ్రేయాంశి చక్కగా వివరించి అందరి అభినందనలు పొందింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బ్రహ్మన్నగారి శంకర్ శర్మ, తెలుగును బోధించే పూర్వ ప్రాథమిక, ప్రాథమిక ఆచార్యులు, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాపై పార్టీలతో సమావేశం

**సూర్య సారంగాపూర్**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాబోయే గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణ కోసం మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో శుక్రవారం మండల కేంద్రంలోనీ ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీవో చౌడారపు గంగాధర్ తెలిపారు. రాబోయే గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ కోసం వార్డుల వారీగా ఓటర్ల ప్రకారం గా పోలింగ్ స్టేషన్ల వివరముల జాబితాలపై అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రచురించిన జాబితా అభ్యంతరములను ఈ నెల 30 న మధ్యాహ్నం 12 గంటల్లోపు అభ్యంతరాలు తెలుపవచ్చునున్నారు.ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమానికి మధ్యాహ్నం 12 గంటలకు అన్ని పార్టీలకు చెందిన మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యక్షులతో పాటు ముఖ్య నాయకులు హాజరుకావాలని ఈ సందర్భంగా తెలిపారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**సూర్య,రాయికల్**



మండలంలోని అల్లీ పూర్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులచే 2కె రన్ నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ హాకీ మాంత్రికుడు ధ్యాంచంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవంను నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.ఇందులో భాగంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ తో పాటు ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ జెండా ఊపి 2కె రన్ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో పి.డి.కృష్ణప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా బలరామ జయంతి- రైతు దినోత్సవం

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద భారతీయ కిషన్ సంఘ్ ఆధ్వర్యంలో బలరామ జయంతి,రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాముని చిత్రపటానికి పూలమాలలు వేసి,జెండా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా భారతీయ కిసాన్ సంఘ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జోనల్ అధ్యక్షులు రావుల లింగారెడ్డి మాట్లాడుతూ భగవాన్ బలరాముడు వ్యవసాయానికి అధిష్టాన దేవుడని, భగవాన్ బలరాముని చేతిలో నాగలి,ముసలము (రోకలి బండ) ఆయుధం గా ఉంటాయన్నారు. భగవాన్ బలరాముని వంశస్థులు భూ సంపదను పెంచి పోషిస్తూ రక్షించే వారనీ, స్వయంగా గో ఆధారిత వ్యవసాయం చేసి పండించిన ఆ పంటలను ముసలము (రోకలి బండ) ద్వారా ఆహారముగా వినియోగించు కోవడానికి అనుకూలంగా తయారు చేయడం వల్ల ఆ ధాన్యం విలువ పెరిగి,రైతులకు అధిక ఆదాయం వచ్చేదనీ అన్నారు.దీనినే పండించిన పంటకు విలువ జోడించడం అంటామనీ,అందువల్లనే మనం భగవాన్ బలరాముడు పుట్టిన రోజున రైతు దినోత్సవం గా జరుపుకుంటాము అన్నారు.ఈ కార్యక్రమం లో భారతీయ కిసాన్ సంఘ్ జగిత్యాల జిల్లా విద్యుత్ ప్రముఖ్ తిరుమల శంకర్,రైతులు ఏద్దండి లింగారెడ్డి,పాతూరి లింగారెడ్డి,కుర్మా మల్లారెడ్డి, నాయకులు గన్నవరం గంగాధర్,తోకల నరేష్,ఆకుల మహేష్, వట్టిమళ్ళ శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వాటర్ ట్యాంకర్ బోల్తా

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని 23వ వార్డు లో గత రెండు రోజులుగా మున్సిపల్ నుండి కొళాయిల ద్వారా వచ్చే త్రాగునీరు సరఫరా కాకపోవడం వలన తాజా మాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్ మున్సిపల్ అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. అయితే శుక్రవారం కొత్త బస్ స్టాండ్ ఔట్ గెట్ ఎదురుగా ఓ సందులోకి వాటర్ ట్యాంక్ వెళ్లే క్రమంలో రోడ్డుపై గుంత ఉండడం వలన అదుపుతప్పి బోర్లా పడింది. అదే గల్లీలో కళాశాల ఉండడం వలన అటువైపుగా వెళ్లే విద్యార్థులు ఎవరు కూడా ఆ సమయంలో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్టు అయింది. ప్రమాదంలో ఎవరికి గాయాలు కాకపోవడంతో అక్కడ ఉన్న వారంతా ఊపిరి పీల్చుకున్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రం లోని చింత కుంట వద్ద గల శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధన లక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రరవారం అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమము లొ దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, అర్చకుల చిలుకముక్కు నాగరాజు, మహిళా సమతి సభ్యులు శ్రీనిజ, రజిత, మానస, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం ప్రభాకర్ తండ్రికి నివాళులర్పించిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల టౌన్**



తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తండ్రి పొన్నం సత్తయ్య వర్ధంతి కార్యక్రమం శుక్రవారం కరీంనగర్ లోని ఆయన నివాసంలో నిర్వహించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని సత్తయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

## శ్రీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో
# ఘనంగా కుంకుమ పూజ

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం మహాత్మ నగర్‌లోని శ్రీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ వినాయక ఉత్సవ నిర్వాహకులు మాట్లాడుతూ గణేష్





నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులు కన్నుల పండుగగా నిర్వహించడా నికి తగిన కార్యచరణ తో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సమస్త భక్తు లకు కనువిందు చేసే విధంగా వినాయక మంటప నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే నవరాత్రి సందర్భంగా వివిధ కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకునే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బోనాల వెంకటేష్, సోమయ్యగారి అశోక్, చెట్టి మల్లయ్య, బోనాల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పట్టణంలోని పారమిత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేజర్ ద్యానచంద్ జన్మదినోత్సవ సందర్భంగా పారమిత పాఠశాలల డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, సమన్వయ కర్తలు, పి.ఇ.టి.లు మేజర్ ద్యానచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. అనంతరం క్రీడా పతాకాన్ని ఎగురవేసి క్రీడా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈసందర్భంగా రాష్ట్ర, జాతీయ క్రీడాకారులచే క్రీడా పరుగును నిర్వహించి క్రీడా జ్యోతిని వెల్గించారు. ఈ సందర్భంగా పాఠశాల



లో ఏర్పాటు చేసిన వివిధ క్రీడా కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ క్రీడా విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు విద్యార్థులకు ఉపాధ్యాయులకు, రాష్ట్ర,జాతీయ క్రీడాకారులకు మిత్రులకు జాతీయ క్రీడాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనూకర్ రావు, వినోద్ రావు,రాకేష్, టి.యస్వి.రమణ వి.యు.యం.ప్రసాద్, హన్మంతరావు ప్రధానోపాద్యాయులు ప్రశాంత్, బాలాజీ, గోపీకృష్ణ, శ్రీకర్, శర్మిష్ట, కవిత ప్రసాద్ సమన్వయ కర్తలు,ఉపాద్యాయులు, పి.ఇ.టి లు పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్

**సూర్య రామడుగు**

రామడుగు బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగాప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి జరుగుతుందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క గ్రామానికి కూడా నిధులు ఇస్తలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు ఏండ్ల కాలానికి వస్తున్న స్థానిక ఎన్నికలను జరుపలే



దనిఇప్పుడు సర్పంచ్ లు ఉంటేనే కేంద్రం నిధులు మంజూరు చేస్తదని తెలుసుకొని కేవలం కేంద్రం నిధుల కోసమే ఎన్నికలు జరపాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందని ఆరోపించారు. కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని కాబట్టి త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇంఛార్జి జాడి బాలరెడ్డి జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జిన్నారం విద్యాసాగర్ మాజీ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డిజిల్లా కార్యవర్గ సభ్యులు బండ తిరుపతి రెడ్డిఉప్పు శ్రీనివాస్ పటేల్ సీనియర్ నాయకులు జిట్టవేని అంజిబాబుమండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్ పురేళ్ల శ్రీకాంత్ గౌడ్ మండల ఉపాధ్యక్షులు వేముండ్ల కుమార్ కారుపాకల అంజిబాబు కళ్లెం శివ దళిత మోర్చా మండల శాఖ అధ్యక్షులు సంటి జితేందర్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు బొమ్మకంటి భాస్కర్ చారియువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాంయువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శిలు ఎడవెల్లి లక్ష్మణ్ దయ్యాల రాజుఐటి సెల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్ శేవాళ్ళ అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## పంది వాగు పై బ్రిడ్జి, రోడ్లు నిర్మించాలని తహసీల్దార్‌కు వినతి

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండల సమస్యలపై బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు తహసిల్దార్ నవీన్ కుమార్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఆర్నకొండ-రాగంపేట్ గ్రామాల మధ్య కల్వర్ట్ భారీ వర్షాలకు ఉప్పొంగడం తో రాగంపేట రేవెల్లి, పెద్ద కుర్మపల్లి దేశాయిపేట తదితర గ్రామాలకు రవాణా సౌకర్యం నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణం పంది వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. మండలంలోని అర్నకొండ నుండి



మల్యాల వెళ్లే రోడ్డు, రుక్మాపూర్ నుంచి కాట్నపల్లి, పునర్ నిర్మించాలని భూపాలపట్నం-వెదురుగట్ట, చొప్పదండి - మంగళపల్లి, రుక్మాపూర్ నుంచి చాకుంట వయా ఫకీర్ పేట, చాకుంటా నుంచి వెదురుఘట్ట, సమ్మక్క పల్లి నుండి ఆర్నకొండ రోడ్డు నిర్మించాలని కోరారు. ఆర్నకొండ, చొప్పదండిలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందచేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో పారిశుధ్యం పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మండల ఇన్చార్జి మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, దేశాయిపేట సర్పంచ్ గుంట రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గొల్లగట్టయ్య, స్థానిక సంస్థల మండల కన్వీనర్ మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, మావురం సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విలాసగరం అంజయ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో మహా నైవేద్య మహోత్సవం

**సూర్య కరీంనగర్**



కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో శ్రీ మహాగణపతికి మహా నైవేద్య మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యా సంస్థల నిర్వాహకులు డాక్టర్ వి.వనజా నరేందర్ రెడ్డి ఆత్మీయ అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాధుని పూజ వలన సకల శుభాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని తెలిపారు. భక్తి భావంతో స్వామివారిని కొలిచిన వారికి విజయాలు సిద్ధిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు 120 రకాల నైవేద్యాలను స్వామివారికి సమర్పించారు. వీటిలో మోదకాలు, ఉండ్రాళ్లు, పాయసం, పులిహోర, జిలేబి, బాదుషా, గరిజెలు, పండ్లు, రసాలు తదితర ప్రసాదాలు ఉన్నాయి. ఈ వేడుకలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా జాతీయ క్రీడా దినోత్సవం

**సూర్య తిమ్మాపూర్**



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్ఎండి కాలనీ తెలుగు మీడియంలో ఈరోజు జాతీయ క్రీడా దినోత్సవం అట్టాహాసంగా జరుపుకోవడం జరిగింది. హాకీ మాంత్రికుడు మేజర్ జాన్సన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు క్రీడా పోటీలను స్థానిక పాఠశాలలో జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మండల విద్యాధికారి వి.శ్రీనివాస్,స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షమీం నాజ్, ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, ముంతాజ్ ఫాతిమా, పిడి బన్సీలాల్, రవి, జహీద బేగం, ముజీబ్ అహ్మద్, మురళీ



కృష్ణ, మైథిలి, విజయ దేవి, సంపత్, సిఆర్పిలు శ్రీనివాస్, నరోత్తం, లచ్చుమ్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కోరా జాన్సన్ పాటశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**సూర్య కరీంనగర్**



నగరంలోని కోర జాన్సన్ పాటశాలలో మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజుని పురస్కరించుకొని జాతీయ క్రీడ ధీనోత్సావాన్ని జరుపుకున్నారు. ముందుగ విద్యార్థిని విద్యార్థులు చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరి కృష్ణ, వంగల సంతోషరెడ్డి గార్లకు ఘనంగా స్వాగతం పలికి క్రీడా దీపంని స్కూల్ కెప్టెన్ స్పోర్ట్స్ కెప్టెన్ చైర్మన్, డైరెక్టర్లలకి అందించగా వారు దీపం ని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు అలాగే తెలుగు బాషా ధీనోత్సవాన్ని పురస్కారించుకొని విద్యార్థులు ఉపన్యాసాలు, తెలుగు బాష గొప్పతనాన్ని తెలిపే గేయాలు పాడారు. ఈ సందర్భంగా పాటశాల యాజమాన్యం తెలుగు. పి.ఇ.టి ఉపాధ్యాయులకి శుభకాంక్షలు తెలియ చేసారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా కుంకుమర్చాన

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలోని వినాయక మంటపం వద్ద శుక్రవారం మహిళలు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. మండల ఆర్య వైశ్య సంఘాలు,గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ కుంకుమార్చన నిర్వహించగా అర్చకులు వేద మంత్రాల మధ్య మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆర్య వైశ్య సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా,

# పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ

### - స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

### - ఆగస్టు 30 లోపు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల పై అభ్యంతరాలు అందించాలి

**సూర్య కరీంనగర్**

సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించడం జరుగుతుందని (స్థానిక సంస్థలు) అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకిడే అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా(స్థానిక సంస్థలు) అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా (స్థానిక సంస్థలు) అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందని అన్నారు. కరీంనగర్ జిల్లాలోని గ్రామ పంచాయతీల పరిధిలోని వార్డులలో ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న విడుదల చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30 లోపు తెలియజేయాలని , ఆగస్టు 31 లోపు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు. ప్రతి మండలం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ఎంపీడీవో ఆగస్టు 28న తయారు చేశారని, వీటిపై అభ్యంతరాలను ఆగస్టు 30 లోపు ఎంపిడిఓ కార్యాలయంలోఅందించాలని అన్నారు. సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వి. జగదీశ్వర్ , కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్,బిజెపి పార్టీ ప్రతినిధి వాసాల రమేష్, నాంపల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, సిపిఐ పార్టీ ప్రతినిధులు మిల్కూరి వాసుదేవా రెడ్డి, సిపిఎం కసిరెడ్డి సురేందర్ రెడ్డి,పైడిపల్లి రాజు, ఎంఐఎం పార్టీ ప్రతినిధులు సయ్యద్ గులాం అహ్మద్, బర్కత్ ఆలి, టిడిపి పార్టీ ప్రతినిధికల్యాడపు ఆగయ్య, బీఎస్పీ పార్టీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### గిరిజన గ్రామ పంచాయతీల్లో మెరుగైన

### సదుపాయాల కోసం ప్రణాళికలు తయారు చేయాలి

#### - గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరి అలగు వర్షిని

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గిరిజన గ్రామ పంచాయతీల్లో మెరుగైన సదుపాయాల కోసం ప్రణాళికలు తయారు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరి అలగు వర్షిని అధికారులను ఆదేశించారు. జగిత్యాల కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యములో గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరి అలగు వర్షిని అధ్యక్షతన జిల్లాలోని గిరిజన గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం మౌళిక సదుపాయాల కల్పనకు జిల్లాలోని వివిధ సంబంధిత శాఖల అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఇంజనీరింగ్ అధికారులతో సమీ క్షా సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా, మండలాల వారిగా విద్యా, వైద్యం, విద్యుత్, రోడ్లు, మంచినీటి వసతి, డ్రైనేజ్ , మొదలైన అంశాల వారిగా ఉన్న వసతులు, వాటి స్థితిపై అధికారులు సమర్పించిన నివేదికలకు పరిశీలించినారు. అలాగే గిరిజన గ్రామ పంచాయతీ లోని ప్రతి తండాకు అనుసందానం లేని రోడ్లు, సిసి రోడ్లు నిర్మాణము, పాఠశాల లలో తరగతి గదులు, వంట గది టాయ్ లెట్స్ నిర్మాణము, అంగన్ వాడి కేంద్రాల భవన నిర్మాణము, కమ్యూనిటి భవనములు, మహిళాశక్తి భవన ములు, విద్యుత్, వీది దీపాల సదుపాయములు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ఏర్పాటు, పశువైద్య శాలల నిర్మాణము, లైబ్రరీలు, బస్ షెల్టర్స్ ఏర్పాటు మొదలైన అన్ని రకాల మౌళిక వసతుల నిర్మాణము కొరకు కావలసిన నిధులు రూ. 81 కోట్లు అంచనాలను సమీక్షించి, అంశాల వారిగా వాటి కాలసిన నిధులను మంజూరి చేయడం జరుగుతుందని తెలిపినారు. ఇంకా మెరుగైన సదుపాయాల కోసం కావలసిన ప్రణాళికలను తయారు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు సూచించినారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లతా, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కె.రాజ్ కుమార్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడలూ ముఖ్యమే

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



విద్యార్థులు చదువుతూ పాట పలు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ విద్య ఎంత అవసరమో క్రీడలు అంతే ఉపయోగమని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాన్ని కలుగజేస్తాయని తెలిపారు. క్రీడా పాఠశాలలో ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకొని జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆర్మీలో సేవ చేసిన అనంతరం ఆయన ప్రత్యేక శ్రద్ధతో హాకీలో గోల్డ్ మెడల్ సాధించారని గుర్తు చేశారు. శ్రద్ధ పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలలో అనుభవజ్ఞులైన కోచ్ ల సహకారంతో భవిష్యత్తులో రాణించాలని ఆకాంక్షించారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలకు ప్రత్యేకంగా నిధులు వెచ్చించి ఎన్నో సదుపాయాలు, సౌకర్యాలు కల్పించామని అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల అత్యుత్తమ కోచింగ్ అందిస్తోందని తెలిపారు. అనంతరం వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి శ్రీనివాస్ గౌడ్, ఒలంపిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి లక్ష్మణ్ రావు, హార్మెధర్ సింగ్ ,గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఖాళీ చరణ్, నగర శాఖ అధ్యక్షులు రమేష్ భరద్వాజ్ ,కార్యదర్శి వెలిచాల సుమంతరావు, నాలుగో తరగతి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కోట రామస్వామి ,శంకరయ్య, శ్రీనివాస్, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ వేణు గోపాల్, %ఎవీ% శ్రీనివాస్ , హాకి అసోసియేషన్ సెక్రెటరీ %వీణ% తారిక్ అలీ, క్రీడాకారులు పాల్గొన్నారు

# రోడ్డుపై న్యూసెన్స్ చేసిన ముగ్గురిపై బైండ్ ఓవర్

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ రూరల్ పీఎస్ పరిధిలో ముగ్గురు యువకులు అర్ధరాత్రి రోడ్డుపై మద్యం సేవిస్తూ దారిన వెళ్తున్న వ్యక్తిపై దాడి చేసిన ఘటన జరిగింది. బొమ్మకల్‌కు చెందిన నేరెళ్ల శ్రీనివాస్‌పై దాడి చేసిన బొడిగె రాజశేఖర్, జనగామ సాయి మనీష్, మరొకరిపై కేసు నమోదు చేసి, భవిష్యత్తులో ఇలాంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడకూడదని తహసీల్దార్ ముందు పోలీసు శాఖ వారిని బైండ్ ఓవర్ చేశామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

# ఎన్నికల యుద్దానికి సన్నద్ధం కావాలి

### - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య ధర్మారం**



కరీంనగర్ లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నాడు ధర్మారం మండల బీ ఆర్ ఎస్ నాయకులతో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో కలిసి కట్టుగా పనిచేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. ప్రజల అభ్యున్నతి, స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఐక్యత అవసరమని ఆయన పేర్కొన్నారు. మనమందరం రానున్న స్థానిక ఎన్నికల్లో కలిసి కట్టుగా పనిచేయాలి. ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలంటే ఐక్యతే ఆయుధం. అభివృద్ధి, సంక్షేమం కోసం మన ప్రయత్నాలు సమిష్టిగా ఉండాలి,అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీ ఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలనీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో మేడారం సింగిల్ విండో ఛైర్మెన్ ముత్యాల బలరాం రెడ్డి. వైస్ ఛైర్మెన్ సమంతుల రాయమల్లు. పూసుకూరి రామారావు. మాజీ ఎం పి టీ సి లు మిట్ట తిరుపతి. దాడి సదయ్య. తుమ్మల రాంబాబు. ఎం డి రఫీ. శ్రీనివాస్. మాజీ సర్పంచ్ లు కారుపకాల రాజయ్య. జనగామ అంజయ్య. కూరపాటి శ్రీనివాస్. ఆవుల శ్రీనివాస్. ఆవుల వేణు. పాక వెంకటేష్. గాజుల రాజు. రెగ్యుల జితేందర్. దేవి వంశీ. నళినికాంత్. సన రాజేందర్. ఐతె వెంకటస్వామి. కాంపెల్లి చెంద్రశేఖర్. వీరితో పాటుగా మహిళానాయకురాళ్లు పాల్గొన్నారు.

# కల్వర్టు వద్ద జెసిబి సాయంతో చెత్త తొలగించిన పోలీసులు ..

**సూర్య బోయినపల్లి..**

మండలంలో గత రెండు రోజులు కురుస్తున్న వర్షాలకు బోయినపల్లి మండల కేంద్రంలోని వేములవాడకు వెళ్లే రహదారుల గల వంతెన చెత్తతో నిండి పై నుండి ప్రవహించడంతో రాకపోకలకు ఇబ్బందులు అవుతున్నాయని తెలవడంతో శుక్రవారం పోలీసులు జెసిబి సహాయంతో పైపులలో ఉన్న చెత్తాచెదారని తొలగించారు .ఈ సందర్భంగా ప్రయాణికులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.



# కమీషన్‌లు రాలేదనే కాళేశ్వరం ప్రాజెక్టుపై మంథని ఎమ్మెల్యేకు అక్కసు

## - పార్వతీ బ్యారేజీ గేట్లు దించకున్నా నీళ్లు పోటు కమ్మి పొలాలు మునిగినయ్

## - బ్యారేజీలతోనే పొలాలు మునుగుతున్నాయనటోళ్లు జవాబు చెప్పాలే

## - చదువుకున్నా సన్నాసిలా మాట్లాడుతున్న మంథని ఎమ్మెల్యే

## - రైతులు ఎదుగబోతున్నారనే కుట్రతోనే ఎమ్మెల్యే కుట్రలు చేస్తుండు

## - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**



ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో కమీషన్‌లు వచ్చినట్లుగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కమీషన్‌లు రాలేదనే మంథని ఎమ్మెల్యే ప్రాజెక్టుపై అక్కసు వెల్లబోసుకుంటున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మంథని గోదావరినది వరద ప్రవాహాన్ని, మునిగిన పంటలను పరిశీలించారు. ఈ సంద`ర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిపురం గ్రామ సమీపంలోని పార్వతీ బ్యారేజీ దిగువ ఉన్న ప్రాంతాలను పరిశీలించామని, బ్యారేజీ గేట్లు మొత్తం ఎత్తి ఉన్నా గోదావరినది పోటు కమ్మి పొలాలు మునిగి పోయాయని అన్నారు. బ్యారేజీలు వృదా అని, బ్యారేజీల నీళ్ల వల్లే పంట పొలాలు మునిగిపోయి రైతులు నష్టపోతున్నారని మాట్లాడే వారు ఈనాడు బ్యారేజీ గేట్లు ఎత్తి ఉన్నా, ఒక్క చుక్క నీరు ఆపకుండా ఎలా మునిగిపోయాయో సమాధానం చెప్పాలన్నారు .చదువున్న సన్నాసిలా మంథని ఎమ్మెల్యే మాట్లా డుతున్నాడని, ఇంత గొప్ప ప్రాజెక్టును నిర్వీర్యంచేసి ప్రజలకు అందుబాటులోకి రాకుండా చేశారని ఆయన మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్ పారదర్శకంగా కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంటే మంథని ఎమ్మెల్యే కళ్లు మండిపోతున్నాయని దుయ్యబట్టారు. మంథని ఎమ్మెల్యే ఇక్కడ పుట్టలేదని, పెరుగలేదని, ఈ ప్రాంతంతో సంబంధం లేకపోవడం మూలంగానే ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఒకప్పుడు ఖానాపూర్ శివారులోని బండల మడుగులో తనకు నాలుగు ఎకరాల భూమి ఉండేదని, గోదావరి పోటు కమ్మి అందుపెట్టితే ఆ అందుల్లో తన తండ్రి నువ్వులు పండించాడని, అందుభూమిలో పంటలు పండించిన చరిత్ర ఇక్కడి రైతులకు ఉందని చెప్పారు. ఆంధ్రా ప్రాంతంలో రైతులు మూడు పంటలు పండిస్తారంటే చూడలేదని, తూర్పు పశ్చమ గోదావరి జిల్లాల్లో తరహాలో మూడు పంటలు పండించేలా ఎదుగుతున్నారనే మంథని ఎమ్మెల్యే కక్ష్యకట్టి ప్రాజెక్టును ఆపాలని చూస్తున్నాడని అన్నారు. ఆనాడు ఈ ప్రాంత రైతాంగానికి ఏ కష్టం రాకుండా మాజీసీఎం కేసీఆర్ ప్రాజెక్టు కట్టడంతో పాటు, కరెంటు, నీళ్లు, ఎరువులు అందించి మూడు పంటలు పండించే దిశగా ప్రయాణించేలా చేశాడని గుర్తు చేశాడు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో నాలుగు ఆఫీస్‌లు పెట్టిస్తే రియల్ ఎస్టేట్ దందా సాగిస్తూ ముఖ్యమంత్రి అడుగులకు మడుగులు ఒత్తకుండా, బరాజ్‌ల గేట్లు దించి రైతులకు సాగునీరు అందించేలా మంథని ఎమ్మెల్యే ఆలోచన చేయాలని హితవు పలికారు. బీఆర్‌ఎస్ పేరు, కేసీఆర్ పేరు నియోజకవర్గంలో చిరకాలం ఉంటుందనే కక్ష్యతోనే మంథని ఎమ్మెల్యే కుట్రలు చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. 40ఏండ్లు మీ కుటుంబానికి ఈ ప్రాంత ప్రజలు ఏకదాటిగా అవకాశం ఇస్తే ప్రాజెక్టులు వృదా, ఈ ప్రాజెక్టులతోనే పంటలు మునిగిపోతాయని మంథని ఎమ్మెల్యే అనడం ఆయన అవివేకానికి నిదర్శనమని, మంథని ఎమ్మెల్యే ఆలోచన చేయకపోయినా ఈప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులైనా ఆలోచన చేయాలని ఆయన హితవు పలికారు. మంథని నియోజకవర్గంలో మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఈ ప్రాంత ప్రజలు, రైతులు సంతోషంగా ఉంటారనేది నేటి పరిస్థితులే సాక్ష్యమని ఆయన అన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ సేవా పురస్కారం అందుకున్న గండి రంజిత్ కుమార్ గౌడ్

**సూర్య జమ్మికుంట**



సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ ఎనిమిదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ అవార్డును అందుకున్నారు. నిత్యం గీత కార్మికుల సమస్య కోసం పోరాటం చేస్తూ గీత కార్మికుల హక్కుల సాధనకై కృషి చేస్తూ కార్మికులను బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళుతున్న రంజిత్ గౌడ్ కు ఈ అవార్డును అందజేయడం జరిగింది. వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారికి ఈ పురస్కారం అందజేయడం జరుగుతుంది.

## గణపతి మండపాలలో సామూహిక కుంకుమ పూజలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని మార్కండేయ దేవాలయం ఆవరణలో పద్మశాలి సేవా సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మహిళలచే కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే గౌడ సంఘం భవనంలో మహిళా భక్తులు సామూహిక కుంకుమ పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో సేవా సంఘం, యువజన సంఘం అధ్యక్షులు కార్యవర్గం,అష్టమ వాడ పెద్దలు,పోపా సంఘ సభ్యులు,మహిళా సంఘం సభ్యులు,గౌడ సంఘం సభ్యులు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 4న గానకోకిల 33వ వార్షికోత్సవ వేడుకల్లో నంది పురస్కారాలు ప్రధానం

### - అధ్యక్షులు మాన్యం రవికుమార్ వెల్లడి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వివిధ రంగాల్లో అనుభవమున్న ఎందరో కళాకరుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి సమాజానికి పరిచయం చేసిన గానకోకిల కళానికేతన్ 33 వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తోంది. సెప్టెంబర్ 4 న జగిత్యాల జిల్లా కేంద్రంలోని శుభమస్తు కన్వేన్షన్ లో సాయంత్రం 6 గంటలకు 33 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని సంస్థ అధ్యక్షులు మాన్యం రవికుమార్, వ్యవస్థాపక అధ్యక్షులు ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్ లు తెలిపారు.వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న 20 మంది కళాకారులూ, సామాజిక వేత్తలకు “నంది”పురస్కారాలు అందిస్తున్నట్లు జగిత్యాలలో శుక్రవారం రవికుమార్, రాజేంద్ర ప్రసాద్ లు వెల్లడించారు. ముఖ్య అతిథులుగా సంస్థ గౌరవ అధ్యక్షులు, కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణతో పాటు పలువురు హాజరువుతున్నారని తెలిపారు. గానకోకిల కళా నీకేతన్ సంస్థ నేపథ్యం 1993లో ఇప్పటి ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్ సారథ్యంలో ఆయన మిత్రులైన ఎలగందుల రవి, స్వర్గీయ మచ్చ రవి,మామిడిపెల్లి అర్జున్, జంగిలి గోపి, మాన్యం రవికుమార్, తదితరులతో కలిసి గానకోకిల కళా నీకేతన్ అనే సంస్థను ఏర్పాటు చేసి, ఎల్.రమణ ను గౌరవ అధ్యక్షులుగా నియమించారు. మొదట్లో గ్రామీణ నేపథ్యంలో సాగే పల్లె పదాల అల్లికలో జానపథ గీతాలతో ఆడియో క్యాసెట్ రిలీజు చేయగా ఆ పాటలకు మంచి రెస్పాన్స్ రాగా వేల క్యాసేట్లు అమ్ముడుపోయాయి. ఈ కళా సంస్థ నుండి వెలువడిన “ఆరేడు కొట్టంగా మరదలా, మరదలా బీడీలు చుట్టంగా మరదలా,మరదలా”అంటూ సాగే జానపద గీతం ఏ పల్లెలో చుసిన వినపడిందంటే ఆ పాట అప్పట్లో ఎంత ప్రాచుర్యం పొందిందో అర్థమవుతోంది.ఈ పాటతోనే గానకోకిల కళా నీకేతన్ సంస్థ అప్పటి జగిత్యాల రెవెన్యూ డివిజన్ పరిధిలోనే కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సైతం పేరు మారు మరోగిందని చెప్పవచ్చు.ఇప్పటికి అసంస్థ పాటలు ప్రజల మదిలో గుర్తుండిపోయాయి.

## భగత్‌నగర్ భవానీశంకర దేవాలయంలో సామూహిక కుంకుమపూజ

**సూర్య కరీంనగర్**



భగత్‌నగర్‌లోని శ్రీ భవానీశంకర దేవాలయంలో వినాయక నవరాత్రుల మూడవ రోజు కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గణపతి పూజ అనంతరం ఆలయ మండపం ముందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు సామూహిక కుంకుమపూజను నిర్వహించారు. ఈ వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదం స్వీకరించడంతో పాటు అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు.

## ఆర్జీ-2 జిఎం ను కలిసిన మేనేజ్మెంట్ సర్వీసెస్ హెచ్‌ఓడి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 జిఎం కార్యాలయం నందు మేనేజ్మెంట్ సర్వీసెస్ హెచ్‌ఓడి కార్పొరేట్ బి.రవి శుక్రవారం ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య తో సమావేశమై ఆర్జీ-2 ఏరియాకు సంబంధించిన మ్యాన్ పవర్, ప్రొడక్షన్, ఐఇడి విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా మొదటి సారి ఏరియా కు వచ్చిన కార్పొరేట్ మేనేజ్మెంట్ సర్వీసెస్ హెచ్‌ఓడి బి.రవి ని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించి పూల మొక్కను అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం ఏం.రాముడు, సివిల్ డిజిఎం ధనుంజయ, ఐఈడీ డిజిఎం మురళీకృష్ణ, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఫైనాన్స్ మేనేజర్ తిరుపతి రెడ్డి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వంశీధర్, ఐటీ ట్రైనీ అశ్వినీ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లకు క్రీమీలేయర్ను వ్యతిరేకిస్తున్నాం.

### - భీమా కోరేగావ్ సేన అధ్యక్షుడు ఇరికి మహేష్.

**సూర్య యైటింక్లయిన్ కాలని**




ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానాన్ని తీసుకురావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీమాకోరే గావ్ సేన అధ్యక్షుడు ఇరికి మహేష్ అన్నారు. గురువారం 8వ కాలనీలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల్లో రిజర్వే షన్లు కేంద్రం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాఠ్యాంశాలల్లో కాషాయికరణ ను వ్యతిరేకిస్తున్నామని సామాజిక వెనుకబాటు తనం వల్ల వచ్చిన ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లని తీసేస్తాం అంటే ఊరుకోమని హెచ్చరించారు. అంటరానితనం అనుభవిస్తున్న ఎస్సీ ఎస్టీలపై క్రీమీలేయర్ ప్రయోగం చేస్తే బీజేపీ రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు కేంద్రం అమలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఇరికి రాజేశ్వరి, రేణికుంట శ్రీనివాస్, మడిపల్లి సాగర్, బాదే వెంకటేష్, కొత్వాల రాజయ్య, చాట్ల వి గ్నేష్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి

### - ఎంపిడిఓ చిరంజీవి

**సూర్య,రాయికల్**



మండలంలో గురువారం కురిసిన భారీ వర్షాలకు భూపతిపూర్ గ్రామంలోని 6,9,10 వార్డులలో వరద నీరు ఎక్కువగా వచ్చి ఇండ్లకు చేరడంతో శుక్రవారం వరద ప్రాంతాన్ని ఎంపీడీవో చిరంజీవి పరిశీలించారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలు సమస్యలు తీర్చాలని వినతి పత్రం అందజేసారు. తర్వాత 6,9, 10 వార్డులో ఎంపిడిఓ పర్యటించి అక్కడ సమస్యల గురించి తెలుసుకొని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ కార్యదర్శులు పారిశుధ్య పనులు సరిత గతంలో చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ మాజీ సర్పంచ్ గుర్రం భావన మహేందర్ గౌడ్,ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్,వార్డు ప్రజలు సాగర్,రాజేందర్, అజయ్,శేఖర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.


# కవ్వంపల్లి సోదరుని దశ దిన కర్మకు రాజకీయ,అధికారవర్గాల హాజరు

**సూర్య తిమ్మాపూర్**

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రెండో సోదరుడు రాజేశం దశ దిన కర్మకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన రాజకీయ నాయకులు, జిల్లాస్థాయి అధికారులు, పోలీసు అధికారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అలుగునూరులోని శ్రీలక్ష్మి నరసింహ గార్డెన్లో ఏర్పాటు చేసిన పెద్ద కర్మ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, మాజీ ఎమ్మెల్యేలు మోత్కుపల్లి నరసింహులు, మాజీ ఎమ్మెల్సీ ధర్పల్లి



రాజేశ్వరరావు తదితరులు రాజేశం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే రాజేశం కు నివాళులు అర్పించిన వారిలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిరిసిల్ల రాజన్న జిల్లా కలెక్టర్ సంజీవ్ కుమార్ ఝా, సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ భగవతి గీతే, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్లు ప్రఫుల్ కుమార్, లక్ష్మీ కిరణ్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తానాజీ, నగర ఏసీపీ వెంకట రమణ, రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, హుస్నాబాద్ ఏసిపి సదానందం, సిద్దిపేట రూరల్ ఏసిపి రవీందర్ రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మెన్నేని రోహిత్ రావు, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,స్టేట్ హౌసింగ్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సుడా మాజీ చైర్మన్ జీవీ రామకృష్ణారావు, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధిపతి ఊట్కూరి నరేందర్ రెడ్డి, ప్రముఖ గాయకుడు నల్గొండ గద్దర్, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర నాయకుడు అంబటి జోజిరెడ్డి, టీడీపీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి, పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల



పార్టీ అధ్యక్షులు బండారి రమేష్, నందగిరి రవీంద్ర చారి, గోపగోని బసవయ్య గౌడ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్లు పులికృష్ణ, మరి ఓదెల యాదవ్, చైతన్య మహేందర్ రెడ్డి, టెంపుల్ చైర్మన్ లు కోరం రాజిరెడ్డి, జిల్లా ప్రభాకర్ రెడ్డి, అనంతగిరి, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస రావు, ఎస్ కొండల్ రావు, కుంట రాజేందర్ రెడ్డి,మామిడి అనిల్ కుమార్, తమ్మనవేని రమేష్ యాదవ్, బండి మల్లేశం, ఊట్కూరి వెంకటరమణ రెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్, రెడ్డి, డాక్టర్ పి.రాజశేఖర్ రెడ్డి, ధ్యావ శ్రీనివాసరెడ్డి, తిరుమల్ రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, వాల అంజుత్ రావు, కోండ్ర సురేష్ తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### - డిఎల్ పీవో కొమ్మెర సతీష్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని మంథని డిఎల్ పీవో కొమ్మెర సతీష్ సూచించారు. కుండపోత వర్షాల కారణంగా అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇంట్లో నుండి బయటకు రావద్దని, ప్రయాణాలు చేయవద్దని సూచించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, మెదడువాపు, ఫైలేరియా లాంటి వ్యాధులు దోమల వల్ల అనేక వ్యాధులు వ్యాపిస్తాయని తెలిపారు. ఈ వ్యాధులు ప్రబలకుండా ఉండడానికి, దోమలు వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటిలో నీరు నిల్వ కాకుండా చూసుకోవాలని, పనికిరాని పాత సామానులు ముఖ్యంగా టైర్లు, కొబ్బరి చిప్పలు, డబ్బాలు, సంచులు మొదలగునవి లేకుండా చూసుకోవాలని తెలిపారు. దోమలు కుట్టకుండా, రాకుండా జాలి తలుపులు, దోమ తెరలు, కాయిల్స్, ఆల్ ఔట్ లాంటివి వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడ ఏ ప్రమాదం జరిగే అవకాశం ఉన్న మొబైల్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్ లాంటి సోషల్ మీడియా ద్వారా మొదలు సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## వరి ఎదుగుదలకు నానో యూరియా ద్రావణాన్ని పిచికారి చేయండి

### - మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్

**సూర్య, సెంటినరీ కాలనీ**



వరి ఎదుగుదలకు నానో యూరియా ద్రావణాన్ని పిచికారి చేయాలని రామగిరి మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ అన్నారు.రామగిరి మండలంలో కల్వచర్ల గ్రామంలో రాపల్లి రమేష్ అనే రైతుకు చెందిన వరి పొలంలో నానో యూరియా ద్రావణాన్ని పిచికారి చేయడాన్ని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ పరిశీలించారు. నానో యూరియా ద్రావణాన్ని 500 ఎంఎల్ ఎకరానికి ద్రావణాన్ని ఆకులపై పిచికారి చేసినట్లయితే నానో యూరియా 50 నానో మైక్రాన్ కంటే తక్కువ ఉండటం ద్వారా పత్ర రంధ్రాల ద్వార చొచ్చుకుపోయి వేగవంతంగా పని చేయడం జరుగుతుందని తెలిపారు .తద్వారా మొక్క ఎదుగుదలకు తోడ్పడుతుందని తెలిపారు. అదే విధంగా 19-19-19, పాలిఫిడి వంటి ద్రావణాలను పిచికారి చేయడం ద్వారా అధిక దిగుబడి సాధించేందుకు అని తెలిపారు. పరిశీలనలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి ,రైతులు పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డు కోసం సంఘటితం కావాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



హమాలి సంక్షేమ బోర్డు ఏర్పాటుకై కార్మికులు సంఘటితం కావాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హమాలీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుంటి సామ్రాజ్యం, ఏ. వెంకట్ రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రైల్వే గుడ్ షెడ్ హమాలీల కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జంగా సంపత్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కార్మిక క్షేత్రమైన పెద్దపల్లి జిల్లాలో వేల సంఖ్యలో హమాలీ కార్మికులు పనిచేస్తున్నారని కార్మికులకు భద్రత, భరోసా, కనీస సౌకర్యాలు కల్పించడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, హమాలీలకు గుర్తింపు కార్డులు ఇచ్చి భద్రత - భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణలో రాహుల్ గాంధీ పాదయాత్ర సమయంలో కూడా ఆయన వెంట పాదయాత్రలో లక్షలాదిమంది హమాలీ కార్మికులు పాల్గొన్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్లాట్ఫాం గిగ్ కార్మికులకు బోర్డు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, కానీ హమాలీల వెల్ఫేర్ బోర్డు మాట మాత్రం మరిచిపోయారని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హమాలీల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏ రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా హమాలీల పక్షాన తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ గా హమాలీ బోర్డ్ సాధనకు రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న హమాలీ కార్మికులను సంఘటితం చేస్తూ ప్రతి జిల్లాలో మహా సభలు, సమావేశాలు నిర్వహిస్తూ అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులను ఆహ్వానిస్తూ మెమోరాండాలు అందజేస్తున్నామని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వచ్చే నెలలో పెద్ద ఎత్తున జిల్లా మహా సభ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా బాధ్యులు జంగా సంపత్ యాదవ్, కామ భూమన్న, కొమ్ము మధు, కీసరి సదయ్య, చంద్రయ్య, బండారి రమేష్, కొమ్ము సందీప్, తిరుపతి, రవి, అంబటి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల్లో ప్రత్యేక పూజ

**సూర్య ఎలిగేడు**



బురహన్మియా పేటలో విఘ్నేశ్వరునికి పూజలు చేస్తున్న మహిళలు వినాయక నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని శుక్రవారం పలు గ్రామాల్లోని పలువురు మహిళలు మంగళహారతులతో తరలివచ్చి మండపాల్లో గణనాధుని కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

## విజ్ఞం పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**సూర్య,రాయికల్**



పట్టణంలోని విజ్ఞం హై స్కూల్ లో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి ని పురస్కరించుకుని జాతీయ క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ ఎద్దండి ముత్యంపు రాజురెడ్డి పాల్గొని వివిధ రకాల క్రీడల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు శారీరకంగా, మానసికంగా ధ్రుడంగా ఉండడానికి దోహదపడతాయని,మేజర్ ధ్యాన్ చంద్ హాకీ క్రీడలో అంత్యంత ప్రతిభతో ఒలింపిక్స్ లో దేశానికి స్వర్ణ పథకాలు సాధించారని,ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ధ్యాన్ చంద్ దేశం కోసం తన క్రీడా జీవితాన్ని అంకితం చేశారని,అదే విధంగా నేటి విద్యార్థులు,యువత ఎటువంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా,చదువుతో పాటు క్రీడల్లో రాణించి, తల్లిదండ్రులకు,పాఠశాలకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎలిగేడులో విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీ

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు లోని సింగల్ విండో గోదాము, రాఘవేంద్ర ఫర్టిలైజర్స్ దుకాణంలో శుక్రవారం ప్రాంతీయ నిఘా, అమలు విభాగం కరీంనగర్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వరుణ్ ప్రసాద్, ఏఈ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎలిగేడు , రాఘవేంద్ర ఫర్టిలైజర్స్ నందు ఎరువుల లైసెన్సు, గోడౌన్స్,ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ వివరాలను ఈపాస్ మెషిన్ తో సరిచూసి ఎటువంటి తేడాలను లేవని నిర్ధారించారు. యూరియా ఉన్నట్లయితే రైతులకు విక్రయించాలని, ఎటువంటి నిల్వ చేయవద్దనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఉమాపతి, ఏఈఓ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## లద్నాపూర్ ఆర్అండ్ఆర్ సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ లద్నాపూర్ గ్రామానికి చెందిన ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద 283 గృహాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చాడని సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం రాంచందర్ రావు, గౌడ సంఘం అధ్యక్షుడు పొన్నం సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఈ మేరకు లద్నాపూర్ గ్రామ నిర్వాసితులు శుక్రవారం మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఆయన సింగరేణి సిఅండ్ఎండి కి ఫోన్ చేసి వారం రోజుల లో ఈ సమస్య పరిష్కారం చేయాలని చెప్పారు. మంథని ఆర్డీవోను బిట్టుపల్లి సమీపంలో లద్నాపూర్ గ్రామానికి చెందిన ప్లాట్ల కు సంబంధించిన పని మొదలు పెట్టాలని మంత్రి శ్రీధర్ బాబు చెప్పినట్లు వారు తెలిపారు.

## మృతుని కుటుంబానికి అండగా నిలిచినతాజా మాజీ సర్పంచులు

**సూర్య ధర్మారం**



ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గంధం వరలక్ష్మి భర్త, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నారాయణ ఇటీవలే విద్యుత్ షాక్ తో మృతి చెందగా, వారి కుటుంబానికి ధర్మారం మండల తాజా మాజీ సర్పంచులు అండగా నిలిచారు. శుక్రవారం మల్లాపూర్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి, 24,000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం నారాయణ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# మోసపూరిత హామీలతో గద్దె ను ఎక్కిన కాంగ్రెస్

## - మండల బీజేపీ అధ్యక్షుడు కొండు లక్ష్మణ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేకమైన మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని రామగిరి మండల బీజేపీ అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మరియు జిల్లా శాఖ పిలుపుమేరకు మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో పలు డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని మండల తహసిల్దార్ కి అందచేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమేనని చేతల ప్రభుత్వం కాదని, మాటలతో కోటలు కడతారు కానీ చేతలు మాత్రం గడప దాటయానే సామెత కి కాంగ్రెస్ ప్రభుత్వమే ఒక నిదర్శనమని అన్నారు. కౌలు రైతులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం తమ మాట నిలబెట్టుకోవాలని, రాష్ట్రంలోని ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయల మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలని, వికలాంగులకు 6000 మరియు వృద్ధాప్య, ఒంటరి మహిళలకు 4000 రూపాయల పింఛన్ వెంటనే అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కేవలం మండలంలో ఒక పైలెట్ గ్రామమే కాకుండా అన్ని గ్రామాల్లో ఈ పథకం అమలు చేయాలని, రాజీవ్ యువ వికాసం పథకం కింద సుమారు 17 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా వీరికి కుల,నివాస,ఆదాయ అప్లికేషన్ కి అయిన ఖర్చు మొత్తం ఒక్కొక్కరికి సుమారు 300 రూపాయలు అంటే ప్రభుత్వానికి సుమారు 50 కోట్ల పైగా ఆదాయం రాగా ఏ ఒక్కరికి కూడా ఈ పథకం అమలు చేయకపోవడం దౌర్భాగ్యం అని, ఫ్రీ బస్సు పథకం వలన ఎంతో మంది ఆటో డ్రైవర్ల జీవితాలు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నాయని, వారికి ఇస్తానన్న సంవత్సరానికి 12 వేల రూపాయల పథకం అమలు చేసి వారిని వెంటనే ఆదుకోవాలని, కొత్త పింఛన్ల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడి వెంటనే కొత్త పింఛన్లు అమలు చేయాలని, కళ్యాణ లక్ష్మి పథకంలో లక్ష రూపాయల నగదు తో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి వెంటనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని, ఇంకా రుణమాఫీకి నోచుకోని రైతులకు మరియు యూరియా కొరతతో బాధపడుతున్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అనేక నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు నాంసాని మహేష్, పట్టణ అధ్యక్షుడు చిదురాల శివప్రసాద్, కార్యదర్శి కొత్త కమలాకర్, బత్తిని శివ, మహిళా నాయకురాలు రొడ్డ వరలక్ష్మి, యువ నాయకులు కందుల రమేష్, గసిరెడ్డి నాగరాజు, రాసురి అరుణ్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలి

## - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ రైల్వే గేటు వద్ద సాగర్ల లక్ష్మణ్ టిఫిన్ సెంటర్ ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ ఉపాధి అవకాశాలపై పట్టు పెంచుకొని, మెరుగుపరుచుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ కన్వీనర్ తాటికొండ శంకర్, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్,మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ కుమార్ పాల్గొన్నవారు

# మార్కెట్ యార్డు స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్ కి వినతి

## - ఏఎంసీ చైర్మన్ వైనాల

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలో మార్కెట్ యార్డు స్థలాన్ని కేటాయించాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు వినతి పత్రం అందచేశారు. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో కలెక్టర్ ని కలిసినట్లు ఆయన తెలిపారు. సింగరేణి సిఅండ్ఎండి తో మాట్లాడి జూలపల్లి ప్రాంతంలో భూమి కేటాయింపు కు ప్రయత్నిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈయన వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు వున్నారు.

# జగ్గయ్యపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య, జమ్మికుంట రూరల్**



కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 140 మందికి ఆసుపత్రి వైద్యులు సాయి చరణ్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బిపి, ఈసిజి పరీక్షలు చేపట్టి రోగ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ జగ్గయ్యపల్లి గ్రామ ప్రజలకి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో 24 గంటలు సూపర్ స్పెషాలిటి సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అందరం శ్రీనివాస్, వీరేశం, రాజమౌళి, రవి, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, శ్రీకాంత్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రానికి చెందిన కంజుల స్వరూప ఇటీవల మృతి చెందింది. కాగా విషయం తెలుసుకున్న కరీంనగర్ జిల్లా సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల రాజు సగర, జిల్లా కోశాధికారి కాటిపెల్లి కుమారస్వామి సగర తదితర నాయకులు శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి 50 కేజీల బియ్యం, నూనె ప్యాకెట్లు అందజేశారు. వారి వెంట సగర సంఘం నాయకులు బొడిపెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత పైకంతో రోడ్డు బాగు చేసి ఆదర్శంగా నిలిచిన చీమల పేట యువకులు

**సూర్య, జూలపల్లి**



ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడక తమ వార్డ అంతర్గత రహదారిని తామే బాగు చేసుకుంటే తప్ప తమ కష్టాలు తీరవని 9 మంది యువకులు ఏకమై సొంత పైకంతో 35 ట్రాక్టర్ ట్రిప్పుల మొరం పోయించి చదును చేసి ఆదర్శంగా నిలిచారు. వివరాలలోకెళ్తే మండలంలోని చీమలపేట గ్రామపంచాయతీలోని 8వ వార్డు అభివృద్ధికి నోచుకోక సీసీ రోడ్డు లేక బురద మయంగా మారిన అంతర్గత రోడ్డుతో నరకయాతన అనుభవిస్తున్నమని ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి పడ్డ సందర్భాలు కోకొల్లలుగా ఉన్నవని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు సీసీ రోడ్డు నిర్మించాలని ఎన్నిసార్లు విన్నవించినా కూడా కనికరం చూపడం లేదని 9 మంది యువకులు ఏకమై సొంతంగా మరమ్మతులు చేసుకొని రోడ్డు బాగు చేసుకోవాలని పైకం పోగుచేసి మొరం పోసి రోడ్డు బాగు చేసుకొని ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పడి 7 సంవత్సరాలైనా కూడా తమ వార్డుకు సిసి రోడ్డు మంజూరు చేయలేదని ప్రజా ప్రతినిధులు ఓట్ల కోసం హామీలు ఇవ్వడం తప్ప మంజూరు చేయడం మరిచిపోతున్నారని ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి మా వార్డుకు సీసీ రోడ్డు మంజూరు చేయాలని సొంత పైకంతో రోడ్డు మరమ్మత్తులు చేసిన యువకులు తొంటి చంద్రశేఖర్, హరీష్,సాగర్,శ్రీనివాస్,రమేష్, సతీష్, రఘు, మీస అభిలాష్,ఏముండ్ల సతీష్ కోరారు.మొరం పోయించి రోడ్డు మరమ్మతులు చేసిన యువకులను వార్డ్ ప్రజలు అభినందించారు.

# బిజెపి సన్నాహక సమావేశం

**సూర్య, వీణవంక**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శుక్రవారం భారతీయ జనతా పార్టీ వీణవంక మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో బూత్ అధ్య క్షులు, కార్యదర్శుల సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక సీట్లు గెలిచి మండలంలో జెడ్పిటిసి, ఎంపిపి సీట్లు కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 3వ తేదిన రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ పర్యటన ఉన్న సందర్భంగా బూత్ అధ్యక్షులు, కార్యదర్శి ఆ సమావేశానికి పెద్ద సంఖ్యలో పాల్గొని ఆ సమావేశం అనంతరం గ్రామాలలో మన పార్టీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ పుప్పాల రఘు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి సమ్మిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ దాసరపు ప్రభాకర్, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు అడిచర్ల రాజు, ముత్యాల రవీందర్, వెంకటేష్, పెద్ది మల్లారెడ్డి, కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, ఎల్లాగౌడ్, కొండల్ రెడ్డి, మహాకాలి శ్రీనివాస్, దాట్ల వీరాస్వామి, లింగ రెడ్డి, కొలిపాక వెంకటేష్, బొబ్బల శ్రీనివాస్ రెడ్డి, స్వామి, మేకల సమ్మి రెడ్డి, అమృత ప్రభాకర్, సిలివేరు రాజు, వరుకోలు రాజు, బూత్ అధ్యక్షులు మోటం శ్రీనివాస్, సంతోష్, అశోక్, యాదగిరి, సురేష్, విజయ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, రాజిరెడ్డి, ఓదెలు, నాని, శ్రీనివాస్, రమణారెడ్డి, సమ్మయ్య, తోడేటి శ్రీనివాస్, రాజు, పోతారవేణి శ్రీనివాస్, మడ్డి సతీష్, రాజేశ్వర రావు, రాజు, రాజయ్య, కొండల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విహెచ్పి ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ సర్టిఫికెట్స్ పంపిణీ

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాలలోని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యాలయంలో ఉచిత కుట్టు మిషన్ ప్రారంభించి మూడు నెలలు శిక్షణ ఇచ్చి శుక్రవారం మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్య వక్త అతిథిగా వచ్చిన విశ్వ హిందూ పరిషత్ క్షేత్రస్థాయి సంఘటన మంత్రి గుమ్మళ్ల సత్యం సర్టిఫికెట్స్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాంత సేవా ప్రముఖ రాజేందర్ రెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయిన పద్మాకర్, జగిత్యాల నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్, నగర సేవా ప్రముఖ రాజేంద్రప్రసాద్, జిల్లా కోశాధికారి మామిడాల రాములు, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, నగర కార్యదర్శి ఎదురుగట్ల పరంధాము, అనుపురం శ్రీధర్, బజారంగ్దల్ ప్రముక్ పాదం మహేందర్, కుట్టు మిషన్ శిక్షకురాలు కళావతి కుట్టు మిషన్ శిక్షకులు పాల్గొన్నారు.

# సుల్తాన్‌పూర్‌లో మండల స్థాయి క్రీడా పోటీలు

**సూర్య, ఎలిగేడు**



భారత పాఠశాల క్రీడా సమాఖ్య (SGFI) ఆధ్వర్యంలో సుల్తాన్ పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 1, 2 తేదీల్లో మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి మన సూరి నరేంద్ర చారి తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలోని విద్యార్థులకు అండర్ -14, అండర్ -17 విభాగంలో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ వంటి క్రీడా పోటీలు నిర్వహింపబడుతుందని తెలిపారు. ఈ క్రీడా పోటీలలో ఎంపిక కాబడిన విద్యార్థులు జోనల్ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొనడానికి అర్హత పొందుతారన్నారు.

# మున్నూరుకాపులు రాజకీయ శక్తిగా ఎదగాలి

**సూర్య, తిమ్మాపూర్**



తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు రాజకీయ శక్తిగా ఎదగాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి దామర కొండ సంతోష పటేల్ ఆకాంక్షించారు.శుక్రవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో మున్నూరు కాపు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ మండల అధ్యక్షులు మెంగని రమేష్ పటేల్, మానకొండూర్ మండల అధ్యక్షులు ప్రభాకర్, పలువురు కుల బాంధవులకు సభ్యత్వం రసీదులను అందజేశారు.తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న మున్నూరు కాపులు రాజకీయంగా, సామాజికంగా ఎదగటానికి కలిసికట్టుగా పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సభ్యులు చల్ల మహేందర్, అనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణరక్షణకు సీపీఆర్ శిక్షణ తప్పనిసరి

## - ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎనమల్ల నరేష్ - "ఐఎంఏ ది హార్ట్‌బీట్" నినాదంతో అవగాహన కార్యక్రమం

**సూర్య, కరీంనగర్**

కార్డియాక్ అరెస్టు సమయంలో వెంటనే ప్రాథమిక వైద్యం అందించడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని వైద్యులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో శనివారం "ఐఎంఏ ది హార్ట్‌బీట్" నినాదంతో కార్డియో పల్మనరీ రీసిసిటేషన్ (సీపీఆర్) పై అవగాహన శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ ఐఎంఏ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 80 మంది మీడియా ప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని మ్యానిక్విన్స్ సహాయంతో ప్రత్యక్ష శిక్షణ పొందారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఎనమల్ల నరేష్ మాట్లాడుతూ "మన దేశంలో ప్రతి లక్ష మందిలో నలుగురు వేల మంది కార్డియాక్ అరెస్టు బారిన పడుతున్నారు. సీపీఆర్ పై సరైన అవగాహన లేకపోవడంతో రోగులు ఆసుపత్రికి చేరుకునేలోపు ప్రాణాలు కోల్పోతున్నారు. ఆసుపత్రిలో సీపీఆర్ చేసినా ఫలితాలు పరిమితంగానే ఉంటాయి. అందుకే ప్రాథమిక దశలోనే సీపీఆర్ ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలి"




అని పిలుపునిచ్చారు.

### సులభమైన 'కాల్స్' విధానం

- కార్డియాక్ అరెస్టు వచ్చిన వ్యక్తి ఛాతీపై నిమిషానికి 120 సార్లు బలమైన ఒత్తిడి చేయాలి.
- దీనివల్ల రక్త ప్రసరణ కొనసాగి గాలిలోని ఆక్సిజన్ మెదడు సహా అన్ని అవయవాలకు చేరుతుంది.
- వైద్య బృందం చేరేవరకు లేదా బాధితుడు స్పృహలోకి వచ్చే వరకు ఈ ప్రక్రియ కొనసాగించాలి.

### సీపీఆర్ చేసే 3 ప్రధాన దశలు

- బాధితుని పరిస్థితి పరిశీలించండి %-% శ్వాస తీసుకుంటున్నారా లేదా తెలుసుకోండి.
- అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వండి %-% వెంటనే 108 లేదా సమీప ఆసుపత్రిని సంప్రదించండి.
- కాల్స్ పద్ధతి అనుసరించండి %-% బాధితుని ఛాతీపై నిమిషానికి 120 సార్లు బలంగా ఒత్తిడి చేయండి.
- వైద్య బృందం వచ్చేంత వరకు ఆపకుండా కొనసాగించాలి.

### త్వరలో ప్రత్యేక శిక్షణా శిబిరాలు

పోలీసులు, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, కాలేజీ విద్యార్థులు, మీడియా మిత్రుల కోసం ప్రత్యేకంగా సీపీఆర్ శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు డాక్టర్ నరేష్ తెలిపారు. "సీపీఆర్ శిక్షణ ప్రతి ఒక్కరి జీవన నైపుణ్యంగా మారాలి" అని ఆయన పిలుపు పలికారు. కార్యక్రమంలో సీపీఆర్ అవగాహన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ నవీన్‌కుమార్, ట్రెజరర్ డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ ఎం.ఎల్. ఎన్.రెడ్డి, డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ రామ్‌కిరణ్, డాక్టర్ వినయ్‌కుమార్, డాక్టర్ గంగాధర్, డాక్టర్ ఓంప్రసాద్, డాక్టర్ మహేశ్వరరెడ్డి, డాక్టర్ రత్నాకర్, డాక్టర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకి పనిముట్లు బహుకరణ

**సూర్య, వేములవాడ**




వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్న వేషాల అంజయ్య తోట పనుల నిమిత్తం ప్రభుత్వ పాఠశాలకు ఒక గడ్డపార, రెండు తట్టలు రెండు చెక్క పారలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ రాజారత్నం, ఫిజికల్ డైరెక్టర్ హమీద్, మల్లేశం, కోటేశ్వర్, సతీష్, చంద్రమౌళి తదితరులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ ఆకస్మిక తనిఖీ

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని ఎరువుల దుకాణాలలో విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎరువుల దుకాణాలయందు యూరియా, కాంప్లెక్స్ ఎరువు బస్తాల రికార్డు, గోదాం లోని నంచులు సరిగ్గా ఉన్నాయా లేదా అని చూశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ అనిల్ కుమార్ మాట్లాడుతూ డీలర్స్ ఎఫ్సీఓ 1985 చట్టం ప్రకారం ఎరువులు అమ్మకాలు జరగాలని అలాగే రిజిస్టర్లు సరిగ్గా వ్రాయాలి అని, తప్పనిసరిగా రసీదు రైతుకు ఇవ్వాలి అని తెలిపారు. అక్రమ నిల్వలు ఉంచరాదు అని, కృత్రిమ కొరత సృష్టించవద్దు అని తెలపడం జరిగిందని అన్నారు. ఇట్టి తనిఖీలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ అనిల్ కుమార్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ కరీంనగర్, మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, ఏఐ ఎస్ వెంకట్ రెడ్డి, కె శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్, సంపత్ పోలీస్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

**సూర్య, హుజూరాబాద్**



సెప్టెంబర్ 5న జరగనున్న వినాయక నిమజ్జన కార్యక్రమం ఏర్పాట్లను శుక్రవారం హుజూరాబాద్ పట్టణ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద అధికారులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ మాట్లాడుతూ వినాయక విగ్రహాల నిమజ్జనము కొరకు వచ్చే భక్తులకు ఎలాంటి అవాంతరాలు కలగకుండా, ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన పండుగ వాతావరణంలో వినాయక విగ్రహాల నిమజ్జనమును చేయుటకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కేంసారపు మాట్లాడుతూ.... నిమజ్జనం సందర్భంగా మున్సిపల్ ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాట్లను నిమజ్జన ప్రదేశంలో ఏర్పాటు చేయనున్నట్లు, దీనికి తోడు పట్టణంలోని పలు వీధుల్లో నిమజ్జన వాహనాలు వెళ్లడానికి రోడ్లను బాగు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ వైద్య ఆరోగ్యశాఖ ఫైర్, ఎస్సారెస్పీ, నీటి పారుదల శాఖ అధికారులు సంయుక్తంగా పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ విజయేందర్ రెడ్డి, లీడింగ్ ఫైర్ మాన్ సురేందర్, మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, సానిటరి ఇన్స్పెక్టర్ డి. కిరణ్, సీనియర్ సహాయకులు ఇల్లందుల రమేష్, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ పి. వినయ్, సానిటరి జవాన్లు రొంటాల సుధీర్, ప్రతాప రాజు, టి. కుమారస్వామి, పి. అనిల్, ఇతర పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## వినోద్ మృతికి యాజమాన్యమే బాధ్యత వహించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లోని సిహెచ్ పి లో పనిచేసే కాంట్రాక్టు కార్మికుడు డి.వినోద్ మృతికి యాజమాన్యమే బాధ్యత వహించాలని ఐఎన్టీయూసీ కాంట్రాక్ట్ వర్కర్స్ %డ% ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ ఆర్జీ-3 ఇంచార్జ్ ఉడత శంకర్ యాదవ్ డిమాండ్ చేశారు. కమాన్పూర్ గ్రామ నివాసుడైన డి.వినోద్ అనే కాంట్రాక్టు కార్మికుడు గత కొద్ది సంవత్సరాల నుండి సిహెచ్ పి లో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడని, రెండు నెలల క్రితం తాను పనిచేసే కాంట్రాక్టర్ కే.కొమురయ్య చనిపోవడంతో సింగరేణి ఆ యొక్క టెండర్ ను రద్దు చేయడం జరిగిందని తెలిపారు. రెండు నెలల నుండి ఉపాధి లేక పొట్ట గడపలేక మనస్తాపానికి గురై చనిపోవడం జరిగిందని తెలిపారు. సింగరేణి వెంటనే ఈ ఒక్క టెండర్ డ్రా తీసి ఈ యొక్క కార్మికులను ఆదుకోవాలని, చనిపోయిన కార్మిక కుటుంబానికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ వినాయక మండపం వద్ద అన్నప్రసాదం

**సూర్య, వేములవాడ**



గణేష్ నవరాత్రుల సందర్భంగా వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో రెండవరోజు కూడా పార్టీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ మాట్లాడుతూ ప్రజలందరికి విఘ్నాలు తొలగి అందరూ సంతోషంగా ఉండాలనీ ఆ వినాయకుడిని వేడుకున్నట్లు తెలిపారు. ప్రతి రోజు అన్నదాన కార్యక్రమం ఉంటుందని, వినాయక నిమజ్జనం దాకా కొనసాగుతుందని తెలిపారు.ప్రతి రోజు అన్నప్రసాదం కార్యక్రమాన్ని దగ్గరుండి నిర్వహిస్తున్నా సీనియర్ నాయకులు నరాల దేవేందర్,యాదగిరి ప్రసాద్ రావు,వెంగళ శ్రీకాంత్ గౌడ్ గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నీరటి మల్లేశం,మంతెన సందీప్,దుర్శెట్టి ప్రేమ్ చారీ,మహేందర్ యాదవ్,తిరుపతి,ప్రమోద్,శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ఈవో రాధా బాయి పర్యవేక్షణపర్యవేక్షణ

**సూర్య, వేములవాడ**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులపై ఆలయ ఈవో రాధా బాయి పర్యవేక్షణ చేపట్టారు. ఓపెన్ స్లాబ్, కళ్యాణ కట్ట, మెయిన్ టెంపుల్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ శ్రీ రాజేష్, డీఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓ జి. శ్రావణ్ కుమార్, పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ, వెల్లి సంతోష్, ఆలయ ఇన్స్పెక్టర్ నూగురి నరేందర్ పాల్గొన్నారు. అలాగే ఆలయ అర్చకులు, వేద పండితులు, ఇన్చార్జి స్థానాచారి నమిలికొండ ఉమేష్ శర్మ, ప్రధాన అర్చకులు ఈశ్వర గారి సురేష్, చంద్రగిరి శరత్ కుమార్, తమ్మల వెంకన్న తదితరులు హాజరయ్యారు. భద్రత నిర్వహణ కోసం ఎస్పీఎఫ్ ఎస్ఐ మహేందర్ మరియు ఆలయ ఉద్యోగులు సైతం పాల్గొన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా భక్తులకు మరింత సౌకర్యం కలిగించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆలయ అధికారులు తెలిపారు.



## ప్రీ ప్రైమరీ బోధకుల దరఖాస్తుల ఆహ్వానం.

**- మండల విద్యాధికారి వినయ్ కుమార్**

**సూర్య, చందుర్తి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఎంపిక చేసిన పూర్వ ప్రాథమిక పాఠశాలలో భాగంగా చందుర్తి మండలం లో రామారావు పల్లె, కిష్టంపేట గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలలో పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని పూర్వ ప్రాథమిక పాఠశాలలో ఒక్కొక్క పాఠశాలకు ఒక్కొక్క బోధకురాలు. ఒక్కొక్క సహాయక ఉద్యోగులను నియమించుటకు రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసిందని అర్హులైన మహిళా అభ్యర్థులు ఈరోజు సాయంత్రం 5గంటల లోపు దరఖాస్తులను చందుర్తి మండల కేంద్రంలోని విద్యాధికారి కార్యాలయంలో అందజేయాలని మండల విద్యాధికారి వినయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు బోధకులుగా ఇంటర్మీడియట్ అర్హత కలిగి ఉండాలని సహాయ బోధకులు కనీస అర్హత ఏడవ తరగతి కలిగి ఉండాలని స్థానికులకు ప్రాధాన్యత ఉంటుందని వయసు 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాలు లోపు కలిగి ఉండాలని ఎస్సీ ఎస్టీ బీసీలకు ఐదు సంవత్సరాల సడలింపు ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. దరఖాస్తు ఫారాలు కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా తెలిపారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్సై ప్రశాంత్ రెడ్డి**

**సూర్య, కోనరావుపేట**



సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ప్రశాంత్ రెడ్డి అన్నారు .కోనరావుపేట మండలంలోని కనగర్తి లో పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సైబర్, మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా యువత పనిచేయాలని పిలుపునిచ్చారు.మైనర్ల కు తల్లి తండ్రులు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. ఏదైనా ప్రమాదం జరిగితే తల్లితండ్రులపై చర్యలు ఉంటాయని అన్నారు. ఓటీపీ, సీవీవీ నెంబర్లు, పాస్వర్డ్ ఎవ్వరికి తెలియజేయకూడదన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మీ కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు.వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తం గా ఉండాలని సూచించారు. ఎవరైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ రావాలని సూచించారు. అత్యవసర సమయాల్లో 100 డయల్ ను వినియోగించుకోవాలన్నారు.

# రాహుల్ ఓ రాజకీయ అజ్ఞాని.

**- 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎంతమందిని సీఈవోలను చేశారు? - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.**



**సూర్య జగిత్యాల**

బీహార్ లో పర్యటిస్తున్న రాహుల్ భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుండి బిజెపి పార్టీనే కేంద్రంలో అధికారంలో ఉందని కలలు కంటున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ ఎద్దేవాచేశారు. అందుకే దేశంలోని టాప్ 500 కంపెనీల్లో ఎంతమంది దళిత ఆదివాసీ,వెనుకబడిన తరగతులకు చెందినవారు సీఈవోలుగా ఉన్నారని ప్రశ్నించడం సిగ్గుచేటని అన్నారు. రాహుల్ గాంధీ ఓ రాజకీయ అజ్ఞాని అని ఈ దేశాన్ని 55 సంవత్స రాలు మీ ముత్తాత,నానమ్మ,నాన్న పరిపాలించారు అనే విషయాన్ని మరచిపోయావా చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. 55 సంవత్సరాలు ఏకచత్రాధిపత్యంగా భారతదేశాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం దళితులు ఆదివాసీలు వెనుకబడిన తరగతులకు చెందిన వారికి కనీస సౌకర్యాలు కల్పించలేని దుస్థితిలో ఉందన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యాకనే ఈ దేశంలోని 18 వేల ఆదివాసి గ్రామాలకు ప్రాథమిక సౌకర్యాలు రోడ్లు,తాగునీరు, రవాణా,విద్యుత్తు లాంటి సౌకర్యాలు ఏర్పరచిన ఘనత మోడీ దేనని అన్నారు. అటల్ బిహారీ వాజ్పేయి నేతృత్వంలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకము ద్వారా ప్రతి ఐదు వందలు జనాభా కలిగిన దళితవాడలకు ఆదివాసి తండాలకు మట్టి రోడ్డు నిర్మాణం ప్రతి 1000 మంది జనాభా కలిగిన దళిత కాలనీలకు ఆదివాసి తండాలకు తారు రోడ్డు వేయించారని గుర్తు చేశారు. అంతేకాకుండా రాజ్యాంగబద్ధమైన దేశ అత్యున్నతమైన రాష్ట్రపతి పదవిలో ఓ దళిత జాతికి చెందిన రామ్నాథ్ కోవింద్ ని ఒక ఆదివాసికి చెందిన ద్రౌపది ముర్ము ని రాష్ట్రపతులుగా చేసిన ఘనత కూడా బిజెపి ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గరీబీ హటావో నినాదంతో పేదరికాన్ని పారద్రోలలేదు కానీ గరీబులైన దళితులను,ఆదివాసీలను ఊరు బయటకు పారద్రోలిందని అన్నారు. ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య ఉపాధ్యక్షుడు వరద రాము బిజెవైయం అధ్యక్షుడు జక్కుల హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ (ఐఎఫ్టీయూ) ఆధ్వర్యంలో సెప్టెంబర్-07న నిర్వహించే చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్జీ-2 డివిజన్ నాయకుడు వేముల రమేష్, వెంకటేష్, జి.రాము, దేశాయ్ నాయక్, రామ్ భాయ్, డి.పద్మ, నీలమ్మ, లక్ష్మి, ఎం.రవి, నాగరాజు, శేఖర్, కొమురమ్మ, లత, సతీష్ ,శ్రీనివాస్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన కాంగ్రెస్ శ్రేణులు..

**సూర్య రామడుగు**



రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీపూర్ గ్రామంలో ఇటీవల ముచ్చుంతల నరేందర్ రెడ్డి ఉపసర్పంచి తండ్రి మల్లారెడ్డి ఇదే గ్రామానికి చెందిన నారెడ్డి రాజిరెడ్డి అన్నం లక్ష్మి భూమారెడ్డిగోపాల్ రావు పేట గ్రామానికి చెందినకొండ శంకరయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొనపాటి సీతారాం రెడ్డి సతీమణి మృతి చెందారు.వెదిర గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీసాల శంకరయ్య మరణించగా వారి కుటుంబ సభ్యుల్ని శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ బొమ్మరవ్నే తిరుపతి సీనియర్ నాయకులు కోల రమేష్ పంజాల శ్రీనివాస్ గౌడ్ వెన్నరాజ మల్లయ్య ఎడవల్లి నరేందర్ రెడ్డి పరామర్శించారు.

## చీఫ్ సెక్రటరీ ని కలిసిన సింగరేణి సిఅండ్ఎండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ను శుక్రవారం సింగరేణి సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన పదవీకాలం పొడిగించడం జరిగింది. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## కోరుట్ల వయా బస్సును పునర ప్రారంభించాలంటూ డిపో మేనేజర్‌కు వినతి

**సూర్య కొడిమ్యాల**



కోరుట్ల వయా కొడిమ్యాల నుండి కరీంనగర్ వరకు బస్సు ను పునర్ ప్రారంభించాలంటూ శుక్రవారం తాజా మాజీ సర్పంచ్ మమత నరసింహారెడ్డి కోరుట్ల డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల - కరీంనగర్ మార్గంలో గత కొంతకాలంగా బస్సు రవాణా నిలిచిపోవడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, రోగులు రాకపోకలలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అందువల్ల ప్రజల సౌకర్యార్థం వెంటనే కోరుట్ల వయా గోవిందరం కొడిమ్యాల నుండీ కరీంనగర్ వరకు బస్సు ప్రారంభించాలంటూ వినతి పత్రంలో పేర్కొన్నట్టు వారు తెలిపారు.

## తాళ్లచెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు**

**సూర్య కోరుట్ల ప్రతినిధి..**

కోరుట్ల పట్టణంలోని తాళ్ల చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు అన్నారు.కోరుట్ల పట్టణంలోని తాళ్లచెరువును శుక్రవారం సందర్శించిన తర్వాత పత్రిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో జువ్వాడి రత్నాకర్ రావు మంత్రిగా పనిచేసిన సమయంలో ఈ చెరువును అభివృద్ధి పరచడం కోసం 28 కోట్ల రూపాయలతో అంచనాలు రూపొందించామని నిధుల సమస్యతో ఆ సమయంలో పనులు ముందుకు సాగలేదని ఆ తర్వాత వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ చెరువును పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ చెరువు అభివృద్ధి కోసం మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం కోసం తగిన అంచనాలను రూపొందించాల్సిందిగా అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,ఉపాధ్యక్షుడు నయీమ్,బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ,వసీమ్ లక్ష్మీనారాయణ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానందచారీ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పెద్దకు పెద్ద కష్టం ఆపన్న హస్తం అందించి ఆదుకోరు...

**- ఆపరేషనుకు రూ.14 లక్షలు అవసరం**

**సూర్య జూలపల్లి**



పేదింటి పెద్దకు పెద్ద కష్టం వచ్చింది. ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని వేడుకుంటున్నారు. మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన పులిపాక నర్సయ్య 48 సం. ఇతనికి భార్య, కుమార్తె,కుమారుడు కాగా కుమార్తె వివాహం చేశారు. కుమారుడు 22 సం. కూడా భవన నిర్మాణ కూలీగా పనిచేస్తు తండ్రికి చేదోడువాదొడుగా నిలుస్తున్నాడు. కొద్దిరోజుల క్రితం నుండి నర్సయ్య కాళ్లు చెడిపోయి పుండ్లు ఏర్పడి నడవనివ్వడం లేదని కరీంనగర్ హాస్పిటల్ కి వెళ్తే పరీక్షలు చేసి రెండు కాళ్ళకు ఇన్ఫెక్షన్ అయ్యిందని ఆపరేషన్ చేయాలని సూచించడంతో రెక్కాడితే తప్ప డొక్కాడని బతుకుల మీద బండ పడ్డట్లు ఉలిక్కిపడి రోధిస్తూ దిగులు చెందుతుండగా విషయాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు తెలుపగా హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ వెళ్ళమని సూచించి రూ.1.5 లక్షల ఎల్ఓసి అందించిగా ఐదు రోజుల తర్వాత ఇంకా 14 లక్షలు ఖర్చు చేస్తే ఆపరేషన్ చేస్తామని,లేకుంటే రెండు కాళ్లు తీసేయవలసి వస్తుందని డాక్టర్లు తెలుపగా వారి దగ్గర డబ్బులు లేక వైద్యం అందించలేక ఇంటికి తీసుకు రాలేక నిమ్స్ ఆవరణలోనే ఉండి దాతలు ఆర్థిక సహాయం చేసి కుటుంబ పెద్ద ప్రాణం కాపాడాలని వేడుకుంటున్నారు. దాతలు 8096944416 కూషనపెల్లి పద్మ గూగుల్ పే నంబరుకు సహాయం చేయగలరని వేడుకుంటున్నారు .

## రాజన్న సేవలో పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి

**సూర్య, వేములవాడ**



పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి బుధవారం రోజున ప్రసిద్ధ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయం కల్యాణ మండపంలో వేద పండితులు మరియు ఆలయ అర్చకులు వీరిని శేషవస్త్రంతో సత్కరించి, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ నాగురి నరేందర్, ప్రోటోకాల్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్, జూనియర్ అసిస్టెంట్ సింహాచార్యులు, ఎస్పీఎఫ్ సిబ్బంది, ఇతర ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కోఆర్డినేటర్ గా నేరెళ్ల సతీష్ రెడ్డి

**సూర్యమల్యాల**



మల్యాల మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన నేరేళ్ల సతీష్ రెడ్డి ని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కోఆర్డినేటర్ గా నియమిస్తూ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జంక్కిడి శివ చరణ్ ఉత్తర్వులుజారీ చేశారు అలాగే మండల కోఆర్డినేటర్లుగా తాటిపల్లి గ్రామానికిచెందిన సుర సాయి కృష్ణారెడ్డి ముత్యం పేట గ్రామానికి చెందిన నల్ల సాయి కిరణ్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా నేరెళ్ల సతీష్ రెడ్డి మాట్లాడుతూ మా పైన నమ్మకంతో ఈ నియమకానికి సహకరించిన చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్య జిల్లా యువజన అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ ల కు కృతజ్ఞతలు తెలిపారు..

## సింగరేణి ఉన్నతాధికారులకు పదోన్నతులు, బదిలీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పలువురు ఉన్నతాధికారులకు పదోన్నతులు, బదిలీలు కల్పిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేశారు. భూపాలపల్లి ఎస్వోటు జీఎం శీలం కవీంద్ర ను శ్రీరాంపూర్ లోని పాలిటెక్నిక్ కళాశాలకు ప్రిన్సిపాల్ గా బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న సివిల్ జీఎం పి.శ్రీనివాస్ రావు పదవి విరమణ అవుతున్నారు. అదే విధంగా బెల్లంపల్లి ఏరియా లా డిపార్ట్మెంట్ డిజిఎం ఎస్.శిరీష రెడ్డి ని హైదరాబాద్ లోని సింగరేణి భవన్ కి బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న జి.ప్రదీప్ కుమార్ పదవీ విరమణ పొందనున్నారు. ఐటీ శాఖ హెచ్ఓడి బి.హరిప్రసాద్ కు పదోన్నతి కల్పించారు.

## మహిళ ఆత్మహత్య

**సూర్య కరీంనగర్**

బొమ్మకల్ గ్రామానికి చెందిన గూడా మాధవరెడ్డి భార్య గూడా పుష్పలత (64) పార్కిన్సన్ వ్యాధితో కొంత కాలంగా బాధపడుతోంది.జీవితం మీద విరక్తి చెంది ఇంట్లోనే ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది.ఈ విషయాన్ని భర్త గూడా నారాయణ రెడ్డి కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

**- రూ. 33 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే.**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా అన్నారు. పెద్దపల్లి మండలం కుర్మపల్లిలో శుక్రవారం రూ. 33 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే విజయరమణా రావు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పట్లారాలను పంపిణీ చేసి ఇండ్ల నిర్మాణాలకు ముగ్గు పోసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ ముందుకు సాగిస్తామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పని చేస్తానని చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే తాను బలపరిచిన అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, హౌజింగ్ ఏఈ లక్ష్మణ్, పంచాయితీ కార్యదర్శులు రజిత, ఝాన్సీ, సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



### మానేరులో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనిపెట్టేందుకు

# ప్రత్యేక సెర్చింగ్ ఆపరేషన్ టీం

## - ఐదు శాఖల అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ

## - రైతు నాగయ్య కోసం గాలింపు చర్యలు ముమ్మరం

**సూర్య గంభీరావుపేట**

ఎగువ మానేరు వద్ద వాగును దాటుతున్న క్రమంలో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనిపెట్టేందుకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ప్రత్యేక ప్రత్యేక సెర్చింగ్ ఆపరేషన్ టీంను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎగువ మానేరు వద్ద వాగును దాటుతున్న క్రమంలో గంభీరావుపేట మండలం



నర్మాల గ్రామానికి చెందిన పంపుకాడి నాగయ్య బుధవారం గల్లంతు అయ్యారు. ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్, నీటి





పారుదల, మత్స్య శాఖ అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఎగువ మానేరు ప్రవహించే మండలాల్లోని చెక్ డ్యాంలు, బ్రిడ్జిలు, కల్వర్టులు ఇతర ప్రాంతాల్లో తనిఖీలు చేయాలని సూచించారు. నర్మాల నుంచి గంభీరావుపేట వరకు, గంభీరావుపేట నుంచి మల్లారెడ్డిపేట వరకు, మల్లారెడ్డిపేట నుంచి ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ వరకు, వెంకటాపూర్ నుంచి సిరిసిల్ల వరకు, సిరిసిల్ల నుంచి మధ్య మానేరు రిజర్వాయర్ వరకు వెతకాలని ఒక్కో ప్రాంతానికి ఐదుగురితో కలిపి ప్రత్యేక టీంను ఏర్పాటు చేశారు. ఈ టీమ్ సభ్యులు వెంటనే తమ విధి నిర్వహణను మొదలు పెట్టాలని ఆదేశించారు.

**- రైతు నాగయ్య కోసం గాలింపు చర్యలు**

నర్మాల ఎగువ మానేరు వాగులో గల్లంతు అయినా రైతు నాగయ్య కోసం తహసిల్దార్ మారుతీ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటుచేసిన ఆయా శాఖల టీం లతో నర్మాల మానేరు పరివాహక ప్రాంతాలలో శుక్రవారం గాలింపు చర్యలు ముమ్మరంగా చేపట్టారు. చీకటి అయ్యేంతవరకు నాగయ్య కోసం గాలించారు.



## మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి 15వ వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద నివాళులు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ తన తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ 15వ వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద సోదరులు పొన్నం అశోక్ గౌడ్, పొన్నం రవిచంద్ర గౌడ్ తదితర కుటుంబ సభ్యులతో కలిసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, విజయరమణ రావు, వెలిచాల రాజేందర్ రావు, ఒడితెల ప్రణవ్ కుమార్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సహా పలువురు అధికారులు, అభిమానులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

## విజ్ఞం పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**సూర్య,రాయికల్**

పట్టణంలోని విజ్ఞం హై స్కూల్ లో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి ని పురస్కరించుకుని జాతీయ క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ ఎద్దండి ముత్యంపు రాజురెడ్డి పాల్గొని వివిధ రకాల క్రీడల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు శారీరకంగా, మానసికంగా ధ్రుడంగా ఉండడానికి దోహదపడతాయని,మేజర్ ధ్యాన్ చంద్ హాకీ క్రీడలో అత్యంత ప్రతిభతో ఒలింపిక్స్ లో దేశానికి స్వర్ణ పథకాలు సాధించారని,ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ధ్యాన్ చంద్ దేశం కోసం తన క్రీడా జీవితాన్ని అంకితం చేశారని,అదే విధంగా నేటి విద్యార్థులు,యువత ఎటువంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా, చదువుతో పాటు క్రీడల్లో రాణించి, తల్లిదండ్రులకు,పాఠశాలకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.



## కూలిన ఇంటిని పరిశీలించిన మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ , బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజేష్

**సూర్య ఎల్లారెడ్డి**

మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో డైలీ మార్కెట్ లో ఆగల్ దివిటి హుస్సేన్ కు చెందిన ఇల్లు గురువారం రాత్రి కూలి పోవడంతో విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ , బిజెపి పట్టణ అధ్యక్షుడు అగల్ దివిటి రాజేష్ కూలిన ఇల్లును పరిశీలించారు బాధితుని కుటుంబాన్ని ఓదార్చారు ప్రాణాలతో బయటపడినందుకు సంతోషం వ్యక్తం చేశారు వెంటనే విద్యుత్ అధికారులకు చరవాణిలో తెలియజేసి విద్యుత్తును తొలగించేసే ఏర్పాట్లు చేశారు , మున్సిపల్ అధికారులతో మాట్లాడి జెసిబి సహాయంతో రోడ్డుకు అడ్డంగా ఉన్న కూలిన మట్టిని దూలాలను ట్రాక్టర్ల ద్వారా బయట చేరవేశారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి విద్యుత్ లైన్మెన్ శశికాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ తో పాటు బిజెపి పట్టణ అధ్యక్షుడు ఆగల్ దివిటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎలిగేడులో విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీ

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు లోని సింగల్ విండో గోదాము, రాఘవేంద్ర ఫర్టిలైజర్స్ దుకాణంలో శుక్రవారం ప్రాంతీయ నిఘా, అమలు విభాగం కరీంనగర్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వరుణ్ ప్రసాద్, ఏఈఓ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎలిగేడు , రాఘవేంద్ర ఫర్టిలైజర్స్ నందు ఎరువుల లైసెన్సు, గోడౌన్స్,ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ వివరాలను ఈపాస్ మెషిన్ తో సరిచూసి ఎటువంటి తేడాలను లేవని నిర్ధారించారు. యూరియా ఉన్నట్లయితే రైతులకు విక్రయించాలని, ఎటువంటి నిల్వ చేయవద్దనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఉమాపతి, ఏఈఓ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## కొదురుపాకలో రెండు ఇండ్లలో బంగారం వెండి ఆభరణాలు చోరీ

### - కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నఎస్సై రమకాంత్

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండల పరిధి లోని కొదురుపాక గ్రామంలో తేదీ 28.08.2025 న అర్ధరాత్రి సమయంలో తాళం వేసి ఉన్న నాగుల లక్ష్మీ రాజం , ధ్యావనపల్లి సుధాకర్ రావు అనే వ్యక్తుల ఇండ్లలోకి ఎవరో గుర్తు తెలియని దొంగలు చొరబడి నాగుల లక్ష్మీ రాజం యొక్క ఇంటి నుండి 30 తులల వెండి కాలి పట్టీలు, ధ్యావనపల్లి సుధాకర్ రావు ఇంటి నుండి 1 తులం బంగారు గూండ్లు, అర తులం కమ్మల జతలు , 20 తులల వెండి కాలి పట్టీలు దోచుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారుగా 70000 వేల వరకు ఉంటుంది. ఇట్టి విషయం తెలిసిన బోయినపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రమకాంత్ సంఘటన స్థలానికి చేరుకొని అట్టి సంఘటన స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీం వారి సహాయంతో క్లూస్ ను సేకరించడం జరిగింది. కేసు నమోదు చేసి అట్టి దొంగలను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్టుగా తెలిపినారు.



## అనాథ వృద్ధుని ప్రాణాలు కాపాడిన డాక్టర్ ప్రదీప్ కుమార్

**సూర్య కరీంనగర్**



శ్రీ సాయి లైఫ్ లైన్ హాస్పిటల్, కరీంనగర్‌లో జనరల్ సర్జన్ డా. CH. ప్రదీప్ కుమార్ ఒక అనాథ వృద్ధుని ప్రాణాలను కాపాడారు. కరీంనగర్ వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రయం చెందిన ఎం. నారాయణ అనే వృద్ధుడు తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరాడు. అతని కాలు పూర్తిగా చెడిపోవడంతో ఇన్ఫెక్షన్ శరీరమంతా వ్యాపించే ప్రమాదాన్ని గుర్తించిన వైద్యులు వెంటనే శస్త్రచికిత్స చేసి కాలు తొలగించారు.దాదాపు రూ. 2.5 లక్షల విలువ గల ఈ శస్త్రచికిత్సను పూర్తిగా ఉచితంగా నిర్వహించడం విశేషం. ఈ ఆపరేషన్‌లో క్రిటికల్ కేర్ , అనస్తీషియా నిపుణులు డా. ఈశ్వర్ రావు, డా. ఆకాంక్ష కూడా కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా సి. పెల్లి వీరమాధవ్ వృద్ధాశ్రమం సిబ్బంది డా. ప్రదీప్ కుమార్‌ను పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. హాస్పిటల్ సిబ్బంది, వృద్ధాశ్రమ ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మీసాల శంకరయ్య కుటుంబాన్ని పరామర్శించిన సుంకే రవిశంకర్.

**సూర్య రామడుగు**

రామడుగు మండలం వెదిర గ్రామానికి చెందిన మీసాల శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు జగన్ రెడ్డి రాజిరెడ్డి పాల్గొన్నారు.



# కేంద్ర నిధులతోనే గ్రామ పంచాయతీల అభివృద్ధి

## - తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి

సూర్య తిమ్మాపూర్



కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా మహాత్మా నగర్ లోని ఒక ఫంక్షన్ హాల్ లో శుక్రవారం మండల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ గతం లో ఉన్నటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ లకు నిధులు కేటాయించలడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ లల్లో నిధులు లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం, గ్రామా ల్లో రోడ్ల నిర్మాణంతో పాటుగా ఇండ్ల నిర్మాణం లో కూడా నిధులు కేటాయించేది ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వం లోని కేంద్రప్రభుత్వమే నని తెలిపారు.తిమ్మాపూర్ మండలంలో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు.అధికార వ్యవస్థ నిర్వీర్యం అయిందని అన్నారు.రైతులకు యూరి యా అందించడం లో ప్రభుత్వం విఫలమయిం దని అన్నారు. ప్రొద్దంతా వరుసలో నిలబడ్డాగానీ ఒక్కరికి రెండు కంటే యూరియా అందివ్వలేనం దుకు కాంగ్రెస్ నాయకులు సిగ్గుపడాలని ఆరోపించారు.పాఠశాల ల్లో సంఖ్య ను పెంచే ఉద్దేశ్యతో మండలంలోని 11 జడ్పీ పాఠశాలల్లో ఎస్సీస్సీ చదువుతున్న 678 మంది విద్యార్థిని, విద్యార్థులకు సైకిల్ లు అందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కు మండల శాఖ తరపున ధన్యవాదములు తెలిపారు. సెప్టెంబర్ 3 న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరిగే బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి తప్పనిసరిగా ఆపేక్షితులు హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మండల ప్రభారీ నరహరి లక్ష్మారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,మాజీ ఎంపిటిసి ఎర్ర జోగిరెడ్డి, రాష్ట్ర నాయకులు పుప్పాల రఘు,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,తమ్మనవేణి ఉపాధ్యక్షులు రాజు యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వెల్పుల రవీందర్ యాదవ్,ఓబీసీ మోర్చా జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, వెల్పుల ఓదయ్య యాదవ్,పడాల శ్రీనివాస్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి,దుర్శెట్టి అజయ్, ప్రేంచంద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు రూ.50 వేల ఆర్థిక సహాయం

సూర్య కాల్వ శ్రీరాంపూర్



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బైరి శ్రీనివాస్ (45) అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తోపాటు కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. మృతుడు శ్రీనివాస్‌ది నిరుపేద కుటుంబం కావడంతో స్పం దించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్‌తో పాటు పలువురు నాయకులు స్పందించి మృతుని కుటుం బానికి శుక్రవారం యాభై వేల రూపాయల ఆర్థిక సాయం అందించి తమ ఉదారత చాటుకున్నారు. ఈ సందర్భంగా మృతుడు శ్రీని వాస్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే విజయ రమణారావు,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకు లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయ కులు బంగారు రమేష్, మాదాసు సతీష్, సబ్బని రాజమల్లు, జిన్నా రామ చంద్రారెడ్డి, పోట్యాల మొం డయ్య, అల్లం దేవేందర్, ఎనగంటి రవి, ద్యాగేటి రామచంద్రం, తాండ్ర సురేష్, నిమ్మల శ్రీధర్, సోన్నాయి టెంకం ప్రేమ్ సాగర్ పాల్గొన్నారు.

# మళ్లీ మెరిసిన అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి య్. విశ్వక్ సేన్

సూర్య కరీంనగర్



అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి 9వ తరగతి య్. విశ్వక్ సేన్ మరో సారి తన ప్రతిభతో అందరినీ ఆశ్చర్య పరిచాడు. ఆయన బెంగళూరు ఓపెన్ కప్ 2025 2వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ (Shito Ryu Karate Warriors Academy ఆధ్వర్యం లో) లో పాల్గొని రెండో మరియు మూడో బహుమతులను సాధించి పాఠశా లకు, నగరానికి గౌరవాన్ని తెచ్చిపెట్టాడు. మ్యానేజింగ్ డైరెక్టర్ అనుదీప్ సౌగాని అభినందిస్తూ, “విశ్వక్ మరోసారి కష్టపడి సాధించిన విజయంతో అంకితభావం, క్రమశిక్షణ, సంకల్పం ఎంత గొప్ప ఫలితాలు ఇస్తాయో నిరూపించాడు. ఆయన విజయం ప్రతి విద్యార్థికి ప్రేరణ.” అన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, “విశ్వక్ విజయం అద్విత స్కూల్ సమగ్ర అభివృద్ధి స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. ఆయన విద్యతో పాటు తన ఆసక్తిని సమతౌల్యం చేస్తూ సహచరులకు నిజమైన ఆదర్శంగా నిలుస్తున్నారు.” అన్నారు.వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక వర్గం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, విశ్వక్ కష్టపడి సాధించిన పట్టుదల మరియు పోరాట స్ఫూర్తి ఇతర విద్యార్థులను కూడా ఉత్తేజపరుస్తుందని పేర్కొన్నారు.తల్లిదండ్రులకు వారి నిరంతర ప్రోత్సాహానికి, అలాగే ఆయన కోచ్ యొక్క అంకితభావం, శిక్షణకు ప్రత్యేక అభినందనలు తెలియజేయబడ్డాయి.అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ ఈ ప్రతిభావంతుడైన విద్యార్థిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తోంది.

# విజ్ఞాన రాజా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ

సూర్య కరీంనగర్



కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ లోనివిజ్ఞాన రాజా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు న కుంకుమ పూజలు ఘనంగా నిర్వహిం చారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొ న్నారు. విజ్ఞాన రాజా కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులు కన్నుల పండుగగా నిర్వహించడానికి తగిన కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సమస్త భక్తులకు కనువిందు చేసే విధంగా వినాయక మంటప నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే నవరాత్రి సందర్భంగా వివిధ కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకునే విధంగా రూపొందించడం జరిగిం దన్నారు. శుక్రవారం కుంకుమ పూజ, శనివారం రోజున మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం, సోమవారం రోజున హెూమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని శ్రీ వినాయకుని ఆశీస్సులు పొందగలరని నిర్వాహకులు కోరారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

సూర్య-సుల్తానాబాద్



హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని పట్ట ణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఖో ఖో ఖేలో ఇండియా సెంటర్లో శుక్రవారం జాతీయ ఘనంగా నిర్వహించారు. పెద్దపెల్లి జిల్లా డివైస్ ఓ సురేష్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ ఒక లెజెండరీ ఫీల్డ్ హాకీ ఆట గాడని, ఆయన తన అద్భుతమైన బంతి నియంత్రణకు ప్రసిద్ధి చెందాడని, అందుకే అతన్ని 'హాకీ విజార్డ్' లేదా 'హాకీ మాంత్రికుడు' అని పిలుస్తారని అన్నారు. ఆయన 1928, 1932,1936 ఒలింపిక్స్‌లో భారతదేశం వరుసగా మూడు బంగారు పతకాలు గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. భారతదేశంలో హాకీకి స్వర్ణయుగంగా పరిగణించబడే కాలంలో, ధ్యాన్ చంద్ తన అద్భుతమైన గోల్స్,ఆట తీరుతో ప్రపంచవ్యా ప్తంగా హాకీ క్రీడాకారుడిగా ప్రాముఖ్యం పొందాడు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమీర్ శెట్టి తిరుపతి, ఖో ఖో కేలో ఇండియా కోచ్ గెల్లు మధుకర్, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, ప్రణయ్, సీనియర్ పాత్రికేయులు సామల హరికృష్ణ, కొమురవెల్లి భాస్కర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

సూర్య కరీంనగర్




వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మహనీయుడు మేజర్ ధ్యాన్చంద్‌కు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి సంస్థ అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.1928, 1932, 1936 ఒలింపిక్స్‌లో భారత హాకీకి మూడు బంగారు పతకాలు తెచ్చిన మాంత్రికుడు ధ్యాన్చంద్ కృషి స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొం దించడానికి వివిధ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. వ్యాయామ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా సన్మానించారు. కార్య క్రమంలో పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదం డ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ఖాళీ సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

- ప్రిన్సిపాల్

సూర్య చొప్పదండి

చొప్పదండి మండలం రుక్మాపూర్ మోడల్ స్కూల్లో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని ప్రిన్సిపాల్ నిమ్మల సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గానూ 6వ తరగతి నుండి 12వ తరగతులలో మిగిలి పోయిన సీట్ల కోసం ఈ స్పాట్ అడ్మిషన్లు జరుగుపుతున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. పూర్తి వివరాల కోసం పాఠశాలలో సంప్రదించాలని కోరారు.9849484791, 6303018189.

# నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

సూర్య జమ్మికుంట



జమ్మికుంట పట్టణంలో త్వరలో జరగనున్న వినాయక నిమజ్జనం ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. జమ్మి కుంట టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ హుజూరాబాద్ డివిజన్ ఏసిపి శ్రీనివాస్ జి కలిసి గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ నిమజ్జనం చేయు నాయిని చెరువు యొక్క పరిసర ప్రాంతాలను పరిశీలించారు నిమజ్జనం రోజు తీసుకోవలసిన జాగ్ర త్తలు పోలీస్ సిబ్బంది బందోబస్తుల గురించి బ్యారిగెట్ల ఏర్పాట్ల గురించి నాయిని చెరువును సందర్శించి పరిశీలించినారు ఇందులో మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ పలువురు సిబ్బంది పాల్గొన్నారు

# పేకాట రాయుళ్ల అరెస్టు

సూర్య వీణవంక

వీణవంక మండల పరిధిలో గల చల్లూరు గ్రామ శివారులో వాటర్ ట్యాంక్ వద్ద శుక్రవారం టాస్క్ ఫోర్స్ సిబ్బంది రైడ్ చేసి పేకాట ఆడుతున్న 10 మంది లో 5 గురిని అదుపులో తీసుకొని, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి కి అప్పగించడం జరిగింది. వీరిలో మాడ ప్రభాకర్, సంపత్ రెడ్డి, శివరాత్రి తిరుపతి, మిడిదొడ్డి మొండయ్య, సముద్రాల బాబు లను అదుపులోకి తీసుకున్నారు. కాగా బోడసు రాయమల్లు, రామాంజనేయులు, కుమార్, కొమరయ్య, తిరుపతి పరారీలో ఉన్నారని ఎస్ఐ తెలిపారు. వీరి వద్ద నుండి రూ. 10,020, నాలుగు మోటార్ సైకిళ్ళు, ఐదు సెల్ ఫోన్లను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. పై వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# గాంధీనగర్ గణపతి మండపం వద్ద అన్నదానం

సూర్య - సుల్తానాబాద్



గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వాడవాడలా వెలిసిన గణపతి మండపాల వద్ద శుక్ర వారం పలువురు అన్నదానం నిర్వహించారు. శుక్రవారం గాంధీనగర్ లోని గణపతి మండపం వద్ద పురోహితులు శంకర్ శర్మ మంత్రోచ్ఛారణల మధ్య మహిళలు కుంకుమ పూజలు చేశారు. దాతలు గుండేటి రాజేందర్ జ్ఞాపకార్థం ఆయన సతీమణి గుండేటి పద్మలత, కుమారుడు గుండేటి మణి సాయి, కుమార్తె గుండేటి సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం గాంధీనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి విగ్రహం దాత పెండ్యాల భాగ్యలక్ష్మి సమ్మిరెడ్డి, 26 కిలోల లడ్డూ మహా ప్రసాదం దాత సామల శ్రీలత రాజేంద్ర ప్రసాద్ దంపతులను కాషాయపు కండువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మేడి శ్రీనివాస్, మాజీ వార్డు కౌన్సిలర్ అనుమాల అరుణ బాబురావు, మేరుగు యాదగిరి, తుమ్మ రాజ్ కుమార్, మేడి శ్రీధర్, సామల రాజేంద్రప్రసాద్, నారగోని శ్రీనివాస్ గౌడ్, అనుమాల సూరజ్, సముద్రాల విష్ణు, అంతటి సంతోష్, దేవరకొండ మణిదీప్, కామని శ్రీకాంత్, తుమ్మ నిశాంత్, ఆషాడపు క్రాంతి, ఎల్లె శివ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై బిఆర్ఎస్ సమావేశం

## - ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీర్ల వెంకటేశ్వరరావు

**సూర్య రామడుగు**

రామడుగు మండల కేంద్రంలోని వైశ్య భవన్ లో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వీర్ల వెంకటేశ్వర రావు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి, ప్రతి గ్రామపంచాయతీలో నోటీసు బోర్డు లో పెట్టిన ఓటర్ లిస్టులో పేర్లు ఉన్నాయో లేవో చెక్ చేసుకునిఏమైనా తప్పులు ఉన్నచో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ఎన్నికల గురించి ముఖ్యమైన అంశాల గురించి చర్చించికార్యకర్తలకు సూచించారు. ఈ కార్య క్రమంలోబిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు



రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంక టేశ్వర రావు మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, తౌటు మురళి,మాజీ మార్కెట్ చైర్మన్ లు మామిడి తిరుపతి, గంట్ల వెంకటరెడ్డి, పూడూరు మల్లేశం, వైస్ చైర్మన్ చాడ ప్రభాకర్ రెడ్డి, నాయకులు నాగి శేఖర్,జిల్లా రైతుబంధు సమితి మాజీ సభ్యులు వీర్ల సంజీవరావు, మాజీ సర్పంచులు పంజాల జగన్మోహన్ గౌడ్,వీర్ల రవీందర్ రావు,ఒంటెల వెంకటరమణ రెడ్డి, సైన్ల కరుణాకర్, దాసరి రాజేందర్ రెడ్డి, గుండి ప్రవీణ్, ఒంటెల అమర్, జవ్వాది శేఖర్, జుట్టు లచ్చయ్య, మన్నె దర్శన్ రావు, గునుకొండ అశోక్, ఉకంటి చంద్ర రెడ్డి, చిలుముల ప్రభాకర్,మాజీ ఎంపీటీసీలు వంచ మహేందర్ రెడ్డి, కనకం కనకయ్య, బుగ్గ మల్లారెడ్డి, నాయ కులు పిల్ల జగన్ రెడ్డి, లంక మల్లేశం,శానిగారపు అనిల్, శనిగరపు అర్జున్, బత్తిని తిరుపతి,ఆరెపల్లి ప్రశాంత్, ఎండి మోయిస్, చెన్నూరి శ్రీకాంత్ రెడ్డి, గంట్ల కిట్టు రెడ్డి,పెరుమండ్ల శ్రీనివాస్, వంగ రమణ, మీసా లచ్చయ్య, దొడ్డి లచ్చిరెడ్డి, కళ్లపల్లి కుమార్, మినుకుల తిరుపతి, గడ్డం మోహన్, రాగం లచ్చయ్య, మామిడి నరసయ్య, పెగడగ శ్రీనివాస్, దర్శనాల మునిందర్,పెసరి రాజమౌళి, చిరుత జగన్ పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుభాష, క్రీడా దినోత్సవం

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శుక్రవారం గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలుగుభాష దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని వివరించి 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు ఆంగ్లపదం ఉపయోగించకుండా రెండు నిమిషాలు తెలుగు భాషలో మాట్లాడే విధంగా ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అనంతరం ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ధ్యాన్ చంద్ జీవిత చరిత్ర తెలుసుకొని, అతన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆటలు ఆడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు,కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాను పరిశీలించిన బి ఆర్ ఎస్ నాయకులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రదర్శింపబడిన ఓటర్ జాబితాను శుక్రవారం బి ఆర్ ఎస్ నాయకులు పరిశీలించారు. గ్రామాల్లో మాజీ ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యుల పేర్లు అదే విధంగా తమ గ్రామానికి సంబంధించిన ఓటర్ జాబితాను సునిచితంగా పరిశీలించాలన్నారు. జాబితాలో లేని వారి పేర్లను ఈనెల 30 న మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే సమావేశంలో ఎంపీడీవో, ఎంపీ ఓ, గ్రామపంచాయతీ కార్యదర్శుల దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. ప్రతి ఇంటివారీగా ఓటర్ జాబితా ను పరిశీలించాలని నాయకులను, కార్యకర్త లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీ సీలు, నాయకులు బంద రవీందర్ రెడ్డి, కొనుకటి మల్లారెడ్డి, పుప్పాల నాగార్జున రావు, బుర్ర సదానందం గౌడ్, బైరం రమేష్, మాదాసి చందు, తీగల నాగరాజు, దాసరి రమేష్, నిదానపురం దేవయ్య, గొడుగు మల్లయ్య, నరెడ్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి దేవస్థానం డైరెక్టర్ కు సన్మానం

**సూర్య- సుల్తానాబాద్**



ఓదెల శ్రీ భ్రమ రాంభిక మల్లికార్జున స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి డైరెక్టర్గా సుల్తానా బాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సామల హరికృష్ణ సతీమణి సామల యమున నియమితులై పదవీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భం గా శుక్రవారం స్థానిక పత్రికా విలేకరులు న్యాతరి శ్రీనివాస్ (జనం సాక్షి), పెగడ చందు (ఆంధ్ర ప్రభ), మంతెన రమేష్ (దిశ), బుర్ర ఓంకార్ (తెలంగాణ పత్రిక) లు సామల యమున-హరికృష్ణ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## గణపతి విగ్రహానికి వినతి పత్రం సమర్పణ

**సూర్య-సుల్తానాబాద్**



పెండింగ్లో ఉన్న ఫీజు రియంబ ర్స్మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వైఖరికి నిరస నగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సుల్తానాబాద్ శాఖ ఆధ్వర్యంలో గణ పతి విగ్రహానికి వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్ మాట్లా డుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు తో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తుం దని, పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్లను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారని అన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయక పోవడంతో ప్రైవేటు విద్యార్థుల ఫీజులు వసూలు చేస్తూ కళాశాల కేంద్రాలు వ్యాపార కేంద్రాలుగా మారిపోతున్నా యని అన్నారు. ఈ కార్యక్రమంలో అరవింద్, శరత్, సిద్ధార్థ, గణేశ్వర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిసెంట్ హై స్కూల్లో మాక్ ఎన్నికలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**




కాల్వశ్రీరాంపూర్ లోని క్రిసెంట్ హైస్కూల్లో విద్యార్థులలో ప్రజాస్వా మ్య స్ఫూర్తి పెంపొందిం చడానికి ప్రత్యేకంగా 2025 మాక్ ఎన్నికలు నిర్వహించినట్లు యాజ మాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రాజకీయ పక్షాల తరహాలో గ్రూపులుగా ఏర్పడి ఎన్నికల ప్రక్రియను అనుసరించారు.అభ్యర్థుల ప్రచారం, ఓటర్లతో సమావేశాలు, పోలింగ్, బ్యాలెట్ బాక్స్ ద్వారా ఓటింగ్,తమ ప్రతినిధిని ఎన్నుకొనే ఎన్నికల ప్రక్రియను విద్యార్థులు అనుభవ పూర్వకంగా తెలుసు కున్నారు.ఈ సందర్భంగా క్రిసెంట్ పాఠశాలల చైర్మన్ ఎస్ డబ్ల్యూ అయాజ్, సీఈఓ సయ్యద్ తాహా బిలాల్, ఎం. డి జమీర్ లు ప్రసంగిస్తూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో నాయకత్వ గుణాలు, బాధ్యతాభావం, ప్రజాస్వామ్య విలువలను పెంపొందిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో పాఠ శాల మానేజ్మెంట్, టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీసీఎల్లో ఎస్సీ ఉపవర్గీకరణ రోస్టర్ అమలు చేయాలంటూ డిమాండ్

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



సింగరేణి మాదిగ ఉద్యోగుల సంక్షేమ సంఘం (SMEWA) డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీ (DPC)లో ఎస్సీ ఉపవర్గీకరణ రోస్టర్ పాయింట్లను వెంటనే అమలు చేయాలని ఎస్సీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్కి వినతిపత్రం సమ ర్పించింది. తెలంగాణ ప్రభుత్వం చట్టం నం.15, 2025, జీ.ఓ.ఎమ్.ఎస్ నం.99 ప్రకారం ఎస్సీ వర్గాలను మూడు గ్రూపులుగా విభజించి, పదోన్న తుల రోస్టర్లలో అమలు చేయాలని నిర్దేశించిందని సంఘం పేర్కొంది. రోస్టర్ అమలు చేయకపోతే మాదిగ ఉద్యోగులు నష్టపోతారని, సామాజిక న్యాయం దెబ్బతింటుందని సంఘం నేతలు సొప్పదండి దుర్గ ప్రసాద్ (జనరల్ సెక్రటరీ), బొంకురి మోహన్ (అధ్యక్షులు) తెలిపారు.

## విశ్వశాంతి విద్యాలయంలో తెలుగు భాషా దినోత్సవం

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్లలోని విశ్వశాంతి విద్యాల యంలో తెలుగు భాషా దినోత్సవం ను నిర్వహించారు.వ్యావహారిక తెలుగు భాషకోసం ఉద్యమించి, తెలుగును అందరికీ దగ్గరచేసిన గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటామని ఉన్నత తరగతుల తెలుగు ఆచార్యు లు కలకుంట్ల నితిన్ కుమార్ విద్యార్థినీవిద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిం చారు.తెలుగుభాషను కేవలం పండితులే కాకుండా సామాన్య ప్రజలకు కూడా దగ్గరయ్యేలా గిడుగు రామమూర్తి పంతులు కృషి చేశారని తెలి పారు.ఇతర భాషలను నేర్చుకుంటూనే తెలుగుభాష మీద కూడా పట్టు సాధించాలని విద్యార్థినీవిద్యార్థులను ఉద్దేశించి నితిన్ కుమార్ వివరిం చారు.ఈ సందర్భంగా తెలుగు భాష గొప్పతనంగురించి 5వ తరగతి విద్యార్థిని శ్రేయాంశి చక్కగా వివరించి అందరి అభినందనలు పొందింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బ్రహ్మన్నగారి శంకర్ శర్మ,తెలుగును బోధించే పూర్వ ప్రాథమిక ఆచార్యులు,ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సత్యనారాయణను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల టౌన్**



మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వం పల్లి రాజేశం ఇటీవల మృతి చెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం కరీంనగర్ లో జరిగిన ద్వాదశ దినకర్మ లో పాల్గొని పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణ పరామర్శించారు.

## వర్షాలకు రోడ్డు ధ్వంసం

**- రాకపోకలకు అంతరాయం - హెచ్చరిక బోర్డులు కరువు**

**సూర్య గంభీరావుపేట**



భారీ వర్షాలకు రోడ్డు తెగిపో యింది. రాకపోకలకు తీవ్ర అంత రాయం ఏర్పడింది. గంభీరావుపేట నుండి తాళ్ల ఎల్లమ్మ ఆలయం మీదుగా మల్లారెడ్డి పేట వెళ్లేదారిలో వర్షానికి రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. అటుగా వెళ్లే వాహనాలు భయం గుప్పిట్లో ప్రాణాలను అం చేతిలో పెట్టుకొని వెళ్తున్నారు. కనీసం ఆర్ అండ్ బి అధికారులు హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## వరదకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి

**- ప్రజా సంఘాల నాయకుడు కళ్యాణ్ కుమార్**

**సూర్య గంభీరావుపేట**



ఎగువ మానేరు భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహించటంతో మండలంలో ని మానేరు నది పరివాహ గ్రామాలలో వరి పంట పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, లక్షల అప్పులు చేసి పంటలు వేస్తే వర్షాలకు వరి పంటలు కొట్టుకుపోయాన్నారు. దెబ్బతిన్న పంటలను శు క్రవారం ప్రజా సంఘాల నాయకుడు కళ్యాణ్ కుమార్ పరిశీలించారు. అన్నదాతలను వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పంట నష్ట పోయిన పొలాలను సర్వే చేసి నష్టపరిహారం అందించాలని ప్రజాసంఘాల నాయకుడు గుండెల్లి కళ్యాణ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

## గర్రెపల్లి మోడల్ స్కూల్ లో స్పాట్ అడ్మిషన్స్

**సూర్య - సుల్తానాబాద్**



మండలంలోని గర్రెపల్లి తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళా శాలలో ఆరో తరగతి నుండి ఇంటర్ వరకు ఖాళీ సీట్లను స్పాట్ అడ్మిషన్ ద్వారా తీసుకుంటున్నట్లు ప్రిన్సి పల్ డా.గొల్డీ బల్బీర్ కౌర్ తెలిపారు. ఆసక్తి గల విద్యా ర్థులు టీ.సి, బోనఫైడ్,కులం, ఆదాయం సర్టిఫికెట్లతో పాటు ఆధార్ కార్డు తీసుకోని పాఠశాలలో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 9397034734,9866622545 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

# సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**- జీఎంలకు వినతి పత్రాలు అందించిన టిబిజికెఎస్ నాయకులు**



**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు, ఏపిఎ జీఎం కొలిపాక నాగేశ్వరరావులకు టిబి జికెఎస్ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య వినతిపత్రం అందజేశారు. వాస్తవ లాభాలపై 35 శాతం వాటాను ప్రకటించాలని,కార్మికులకు ఆదాయపు పన్ను ను రద్దు చేయాలని, అలవెన్స్ లపై ఆదాయపన్ను ను యాజమాన్యమే చెల్లించాలని, అనారోగ్య సమస్యలతో మెడికల్ బోర్డుకి వెళ్లే కార్మికులందరిని అన్ ఫిట్ చేయాలని, 24 నెలల సర్వీస్ కాల పరిమితిని 36 నెలలకు పెంచాలని, వేలం పాట తో సంబంధం లేకుండా సింగరేణికి నూతన బొగ్గు గనులు కేటాయించాలని, సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన 43 వేల కోట్ల రూపాయల బకాయిలను కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు, మంత్రులు తక్షణమే ఇప్పించాలని, మెడికల్,ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డిపెండెంట్ లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని, 35 సంవత్సరాల నుంచి 40 ఏళ్లకు వయస్సు పరిమితిని పెంచిన యాజమాన్యం వారిలో 10వ తరగతి సర్టిఫికెట్ లేని వారిని విజిలెన్స్ కు పంపడాన్ని నిలిపివేసి వారికి వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని, మారుపేర్లతో పనిచేస్తూ అన్ ఫిట్ అయిన కార్మికుల పిల్లలకు వన్ టైం సెటిల్మెంట్ ప్రకారం ఉద్యోగాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని, జూలై నెలలో ఫిట్ ఫర్ సేమ్ జాబ్ ఉత్తర్వులు ఇచ్చిన 50 మంది ఉద్యోగులను తిరిగి మెడికల్ బోర్డు కు పిలిచి వారందరిని అన్ ఫిట్ (ఇన్వాలిడేషన్)చేయాలని, కొత్త ట్రాన్స్ఫర్ పాలసీ ని రద్దు చేయాలని, ట్రాన్స్ఫర్ పాలసీ పారదర్శకంగా ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి సెంట్రల్ సెక్రటరీలు దేవ శ్రీనివాస్ పాశం శ్రీనివాస్ రెడ్డి ఈసంపల్లి రమేష్ కేశవరావు శ్రీకాంత్ రావు గట్టు శీను ఎండి షరీఫ్, ఫిట్ సెక్రటరీలు వేముల రవిశంకర్ పూర్ణాకర్ వివి గౌడ్ దేవరకొండ తిరుపతి బోగం పూర్ణాకర్ సైన్ల సత్యనారాయణ చిప్ప సురేష్ వీరగోని సంతోష్ గౌడ్ అల్లం తిరుపతి కొప్పుల సురేష్ టి వెంకటేష్ గండి శ్రీనివాస్ బొడ్డు వినయ్ మోట పోతుల ప్రదీప్ ముప్పిడి శంకరయ్య కొలిపాక రాజయ్య పెరక రమేష్ సందీప్ సంజీవ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# భార్యను హత్య చేసిన భర్తకు జీవిత ఖైదు. 2500 రూపాయల జరిమాన

**- కీలక తీర్పును వెలువరించిన ప్రిన్సిపల్ డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జి రత్న పద్మావతి**

**సూర్య జగిత్యాల**

భార్యను హత్య చేసిన కేసులో సత్తయ్య అనే వ్యక్తికి జీవిత ఖైదు తో పాటు 2500 రూపాయల జరిమాన విధిస్తూ ప్రిన్సిపల్ డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జి రత్న పద్మావతి తీర్పు చెప్పారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం రాయికల్ పట్టణానికి చెందిన అరిపల్లి సత్తయ్య, సుధారాణి భార్యా భర్తలు. వీరికి ఇద్దరు కుమారులు. సత్తయ్య ఇంటి వద్ద ఉంటూ ఏ పని చేయకుండా నిత్యం భార్యను వేధిస్తూ ఉండేవాడు. ఇదే విషయంలో భార్యాభర్తలకు తరచూ గొడవలు కావడం జరిగింది. ఈ యొక్క గొడవల కారణంగా సుధారాణి ఇంట్లో నుండి వెళ్లిపోయి వేరే చోట కిరాయి ఉంటూ జీవనం కొనసాగించేది. సుధారాణి తన కొడుకుల బాగోగులు చూసుకుంటూ ఉండేది ఇది నచ్చని సత్తయ్య, సుధారాణి కి కిరాయి ఉంటున్న ఇంటికి వెళ్లి గొడవను సృష్టిస్తూ, ఎలాగైనా



చంపుతాను అని బెదిరిస్తూ ఆమెను చేతితో కొట్టేవాడు. సుమారు 5 నెలల అనంతరం కిరాయి ఇంటిని నుండి తన సొంత ఇంట్లో భర్తతో వేరుగా ఉంటూ జీవనం సాగిస్తూ ఉండేది. 2020 ఆగస్టు 16 న సాయంత్రం 4 గంటల సమయంలో భార్యాభర్తల మధ్య గొడవ కాగా సత్తయ్య సుధారాణిని ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో పదునైన ఆయుధంతో సుధారాణి గొంతు కోసి హత్య చేయడం జరిగింది. మృతురాలి కొడుకు ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై ఆరోగ్యం నిందితుని పై కేసు నమోదు చేయగా రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ ఇన్వెస్టిగేషన్ చేసి చార్జీ షీట్ దాఖలు చేసి నిందితుడు సత్తయ్య కోర్టు లో హాజరు పరిచారు. సాక్షులను విచారించిన జడ్జి రత్న పద్మావతి నిందితునికి జీవిత ఖైదు తో పాటు 2500/- జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పును వెలువరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలిసులు, ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీ.పీ మల్లికార్జున్, అప్పటి ఇన్వెస్టిగేషన్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్, ఎస్.ఐ ఆరోగ్యం, ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ నరేష్, CMS కానిస్టేబుల్ కిరణ్ కుమార్‌లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ పర్యటన విజయవంతం చేయాలి

**- బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్**

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని స్థానిక భీమేశ్వర గార్డెన్‌లో ముఖ్య కార్యకర్తల, బూత్ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 3 బుధవారం రోజున కరీంనగర్ నగరానికి మొదటిసారిగా విచ్చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీనియర్ బిజెపి నేత ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ బండి సంజయ్ సూచనల మేరకు రాష్ట్ర అధ్యక్షులు పదవి స్వీకరించిన తర్వాత మొదటిసారిగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా బూత్ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పట్టణ కార్యకర్తలు, పట్టణ కమిటీ సభ్యులు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి గంగపుత్రుల తెప్పోత్సవం

**- డప్పు చప్పులతో ర్యాలీ**

**సూర్య, వేములవాడ**

గత రెండు రోజులుగా వేములవాడ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వేములవాడ పట్టణం లోని మూలవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది.

## క్రీడలు మానసిక ఉల్లాసన్ని కల్గిస్తాయి

**- ప్రధానోపాధ్యాయులు జితేందర్**

**సూర్య చందుర్తి**

క్రీడలు విద్యార్థిని విద్యార్థులలో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక వికాసం ఎంతగానో ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జితేందర్ అన్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా నిర్వహించే నేషనల్ స్పోర్ట్స్ డేలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు కబడ్డీ, కోకో, షార్ట్ పుట్ అథ్లెటిక్స్ నిర్వహించి భారతి ఫౌండేషన్ సౌజన్యంతో బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఈటీ అశోక్ మాట్లాడుతూ అసలు హాకీ భారత జాతీయ క్రీడగా ఎలా మారిందో దాని ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల్ రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్, పావని, బనాజి, మహేష్, శ్రీనివాస్, శ్రీనివాస్, కార్తీక్, సాగర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలతో బెంబేలు

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండలంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. మండలంలోని బడితండా గ్రామంలో శుక్రవారం ప్రధాన వీధుల గుండా కుక్కలు గుంపులుగా తిరుగతూ స్వైర విహారం చేస్తున్నాయి. కుక్కల బెడద కారణంగా ఇంటి నుండి బయటకు రావడానికి విద్యార్థులు, పిల్లలు, వృద్ధులు, వ్యవసాయానికి వెళ్లే మహిళలు భయాం దోళన చెందుతున్నారు.

## గండి రంజిత్ కుమార్ కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవా పురస్కారం

**సూర్య, జమ్మికుంట రూరల్**



సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ 8వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ అవార్డును అందుకున్నారు. నిత్యం గీతా కార్మికుల సమస్య కోసం పోరాటం చేస్తూ గీతా కార్మికుల హక్కుల సాధన కై కృషి చేస్తూ కార్మికులను బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళుతున్న రంజిత్ గౌడ్ కు ఈ అవార్డును అందజేయడం జరిగింది. వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారికి ఈ పురస్కారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవా పురస్కారం అందుకున్న గండి రంజిత్ కుమార్ గౌడ్ ను గ్రామస్తులు, గౌడ సంఘం నాయకులు, మిత్రులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## మేజర్ ధ్యాన్ జీవన్ చంద్ జన్మదినం...

**- క్రీడాకారులకు సన్మానం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



లయన్స్ క్లబ్ ఆఫ్- సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రఖ్యాత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ జీవన్ చంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకున్నారు. సభ అధ్యక్షత మ్యాజిక్ రాజా వహించగా కోల్ ఇండియా,జాతీయ, రాష్ట్ర ,జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్న హాకీ క్రీడాకారులు ముకేష్ కుమార్, కె ఏల్ ఎన్ ప్రసాద్, బి.సదానందం,అగ్గి నాగరాజు, సారం చంద్రశేఖర్,పుల్లయ్య , అఖిల్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్, చీఫ్ కో-ఆర్డినేటర్ మొల్మురి శ్రీనివాస్, కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి, ఉపాధ్యక్షులు కేశవ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్, లొంక కేసారం మాజీ సర్పంచ్ మంజూర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో దెబ్బతిన్న వరి పంట

**- నర్మాలలో నీట మునిగిన వరి పొలాలు**

**- ఆదుకోవాలంటున్న అన్నదాతలు**

**సూర్య గంభీరావుపేట**

భారీ వర్షాలతో మండలకేంద్రంతో పాటు నర్మాల, కోళ్లమద్ది లింగన్న పేట, మల్లరెడ్డిపేట తదితర గ్రామాల లో భారీగా వరి పంట నీట మునిగింది. కొన్నిచోట్ల వరదకు పూర్తిగా వరి తుడిచిపెట్టుకుపోయింది. అప్పుడే నాటు వేసిన దశలో ఉన్న వరి వరదకు కొట్టుకుపోయింది. కాలువలో బ్యాక్ వాటర్ కారణంగా ఇంకొన్ని చోట్ల చేన్లలో రోజుల తరబడి నిలుస్తున్న నీటితో పచ్చని పంటలు నల్లగా మారిపోతున్నాయి. ఈ విధంగా మండలంలో కొన్ని ఎకరాల్లో పంటలకు తీవ్ర నష్టం జరిగింది. లక్షలు పెట్టుబడి పెట్టి రెక్కల కష్టమట్టిపాలైందని, వరదకు పొలాలు చేల గెట్లు కొట్టుకుపోయి ఎక్కడికక్కడ భారీగా ఇసుకమేటలు వేయడంతో అదంతా తొలగించటం అదనపు భారం అవుతుందని, ఇది తమకు భారీ నష్టమని దీని నుంచి తాము ఎలా కోలు కునేదని రైతులు తలలు పట్టుకుంటున్నారు. మండలంలోని గ్రామాలలో పంట నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని అన్నదాతలు కోరుతున్నారు.

## దాతల సహకారంతో వాటర్ ప్లాంటు బహూకరణ

**సూర్య చందుర్తి**

ప్రాథమిక పాఠ శాల సనుగులలో చదువుతున్న విద్యార్థులకు సురక్షిత మంచి నీరు అందించ డానికోసం సను గుల గ్రామ యువ త ముందుకు వచ్చి ఫిల్టర్ వాటర్ ప్లాంట్‌ను బహుక రించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మాట్లాడు తూ పాఠశాలకు అవసరం ఉన్న మౌళిక వసతుల కోసం గ్రామ యువత అన్ని అవసరాల్లో ముందుండి సహకరిస్తున్నారని ప్లాంటు విష యంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో బొడిగె అనిల్, గంగదర సురేష్, లింగంపల్లి సత్యం, చింతపల్లి సురేష్ రెడ్డి, అంజయ్య, పిట్ల శ్రీనివాస్ ముస్తాఫా, రామిని సాయి, జవ్వాజి నాగరాజు శత్రులాల్,గంట కొమురయ్య, బూర్ల రెడ్డి, పొలాస లాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.